ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
19-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 319, పేజీలు : 10+4 వెల : 6.50


జ్ఞానవాపి కేసులో కోర్టుకు ఎఎస్ఐ నివేదిక 5లో

క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు: 16 మంది మృతి

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణి


సోమవారం లబ్ధిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న సిఎం జగన్

- వైద్య సేవల కోసం 55 నెలల్లో రూ. 32,279 కోట్ల వ్యయం
- 4.52 కోట్ల మందికి ఆరోగ్యశ్రీ సేవలు
- 'కంటి వెలుగు'లో 5 లక్షల మందికి కళ్లజోళ్లు
- గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్ సెంటర్లు
- జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యరంగంలో తమ ప్రభుత్వ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.గత 55నెలల తమ పాలనలో వైద్య వ్యవస్థలో సంస్కరణలపై మొత్తం రూ.32,279 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపరిధిలో తమప్రభుత్వం ఏటా రూ.4,100 కోట్లు వ్యయం చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద పలు అంశాల్లో ప్రయోజనం కలిగించే నూతన స్మార్ట్‌కార్డులు రూపొందించామన్నారు. కంటి వెలుగు పరిధిలో 5లక్షల మందికి కళ్ళజోళ్ళు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సంక్రాంతినాటికి ఈ జోళ్ల అందించే కార్యక్రమం పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.వృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో మూడు వైద్యహబ్‌లు ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్సల వ్యయపరిమితిని ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచింది.మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచి మాదిరిగా పని చేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. దీనివలన ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలకు సమాధానం లభిస్తోంది.

ఈ యాప్ గురించి ప్రతి ఇంట్లో వివరించే కార్యక్రమంతో పాటు నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.సోమవారం తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఈ కార్యక్రమాలన్నింటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ≫7


ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని సోమవారం వారణిసిలో ప్రారంభించిన ప్రధాని మోడీ చిత్రంలో యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు 5లో

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం

## పార్టీ ఎమ్మెల్యేలతో సిఎం వరుస భేటీలు

### రానున్న ఎన్నికల నేపథ్యంలో వారితో విడివిడిగా చర్చలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఎంఎల్‌ఏలతో వరుస భేటీలను నిర్వహిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఆయన ఇప్పటికే నివేదికలను తెప్పించుకున్నారు. ఎక్కడ ఏ శాసన సభ్యుడు సమర్ధవంతంగా వ్యవహరిస్తున్నారో, ఎవ్వరికి విజయ అవకాశాలున్నాయో ఆయన నివేదికలనను తెప్పించుకుని అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ మొత్తం అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న లక్ష్యంతో పనిచేయా లని ఆయన పార్టీ క్యాడర్‌కు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు.ఈ క్రమంలో 11 నియోజక వర్గాలకు ఇన్‌చార్జీలను మార్చారు.అంటే అభ్యర్థులను మార్చారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,విడదల రజనిలను వేరే నియోజకవర్గాల అభ్యర్థులుగా నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజల్లో పార్టీ గత ఎన్నికల తరువాత బలీష్టంగా ఉందనే నివేదికలను క్షుణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఆయన అభ్యర్థులను మార్చారని పార్టీలో కీలకనేతలుగా వ్యవహరిస్తున్న వారి వ్యాఖ్య, తమను నియోజక వర్గం మార్చినా అక్కడ తాము గెలుస్తామని మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ దీమాను వ్యక్తం చేసారు. సిఎం జగన్ మరో 30వరకు నియోజక వర్గాల అభ్యర్థులను మారుస్తారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి.వారిలో కొద్దిమంది అసలు టిక్కెటు ఎక్కడా లభించదనే ఊహాగానాలున్నాయి.ఈ నేపథ్యంలో సిఎం జగన్ సోమవారం పలువురు ఎంఎల్‌ఏలను ఒక్కొక్కరిగా తన కార్యాలయానికి పిలిపించుకుని వరుస భేటీలు నిర్వహించినట్లు కీలక సమాచారం.వారి,వారి నియోజకవర్గాల పరిస్థితులపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించినట్లు చెబుతున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీకున్న గుర్తింపు,ఎంఎల్‌ఏల గ్రాఫ్ గురించి కీలకంగా సిఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. నేడు ఆయన పొలవరం ఎంఎల్‌ఏ తెల్లం బాలరాజు,పిఠాపురం,జగ్గంపేట,ప్రత్తిపాడు,గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు అందింది.వీరితో సిఎం జగన్ విడి.విడిగానే ఎక్కువ సమయం తీసుకుని మాట్లాడినట్లు కీలక సమాచారం.గోదావరి జిల్లాల్లో రాజకీయ పరిస్థితులపై ఆయన ఎంఎల్‌ఏలే ఆశ్చర్యపోయే అంశాలు సీఎం జగన్ వారికిచెప్పినట్లు సమాచారం.మనం గతంలో కన్నా ఆ జిల్లాలో ఎక్కువ సీట్లు గెలుస్తామనే ≫2

## 79 మంది ఎంపీల సస్పెన్షన్

### భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న ఆందోళనలు

### హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రకటన చేయాల్సిందే: పట్టు వదలని విపక్షాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన తీవ్రమైనదని, దీనిపై చర్చ అవసరం లేదని, సమగ్ర విచారణ జరగాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చినప్పటికీ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం 79 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని విపక్ష ఎంపిలు పట్టువిడుపులు లేని ధోరణిలోఆందోళన సాగిస్తుండటంతో తాజాగా 30 మందికిపైగా ఎంపిలు సస్పెండయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుంది. పార్లమెంట్‌లో గతవారం సంభవించిన భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోకసభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, లోకసభలో ఆందోళనచేస్తున్న విపక్ష ఎంపిలపై స్పీకర్ మళ్లీ సస్పెన్షన్ వేటు వేశారు. కాగా, ఇదే ≫2

## కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..


సోమవారం విశాఖ జిల్లా యువగళం పాదయాత్రలో లోకేష్, కుటుంబ సభ్యులు, అచ్చెన్నాయుడు తదితరులు

### 226 రోజుల్లో 3132 కి.మీ. సాగిన యువగళం పాదయాత్ర

### విశాఖ జిల్లాలో విజయవంతంగా పూర్తి

### భవిష్యత్తులో సాధించే విజయాలకు ఇది పునాది: నారా లోకేష్

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితలుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం విశాఖ జిల్లా అగనంపూడి వద్ద విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది జనవవరి 27 తేదిన కుప్పం శ్రీవరదరాజు స్వామి పాదాల చెంద నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిఫాల్టీలు, 2028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్న యువతవైపు .. ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు, మరోవైపు అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనం మరో వైపు.. ఇలా అడుగడుగునా ఆభద్రతాభావం, నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్నప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజలు కష్టాలు వింటూ , కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణవిజయం సాధించింది. యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్‌లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా నారాలోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండుల్లో సైతం యువగళం ఆగలేదు.

ఎమ్మిగూరు నియోజకవర్గంలో జోరువర్షాన్ని సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమాన్లు తాకిడికి చేయి నొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైన ఉక్కు సంకల్పంతో లక్ష్యం దిశగా పయనించారు లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70బహిరంగసభలు, 155 ముఖా ≫6


కోతకు గురవుతున్న ఉప్పాడ తీరప్రాంతం

## తెగిపోయిన రక్షణ 'వల'యం!

### కోతకు గురవుతున్న ఉప్పాడ, కోనపాపపేట తీరం, మత్స్యకార గృహాలు

### శాశ్వత పరిష్కారం శూన్యం

### ప్రకటనలకే పరిమితమైన నాయకుల హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అందమైన సుందర ఉప్పాడ తీర ప్రాంతం తుఫానులు, అల్పపీడనాలు కారణంగా ఇప్పటికే తన సహజత్వాన్ని కొల్పోవడంతో పాటు ఉనికిని కూడా కొల్పోబోతోంది. నిత్యం విరుచుకుపడే సముద్ర కెరటాల తాకిడితో మత్స్యకార గ్రామాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోయాయి. తుఫానులు వచ్చినప్పుడు హడావిడి చేసే నాయకులు, అధికారులు మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. తుఫానువచ్చిన ప్రతీసారి హామీలు యధావిధిగానే ఇస్తున్నారే తప్ప ఆచరణలోకి మాత్రం నోచుకోవడం లేదు, ఉప్పాడతో పాటు శివారు గ్రామాల రక్షణకు రక్షణ గోడ ఏర్పాటు చేస్తామని గత టిడిపి పాలనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మత్స్యకారులకు ఇచ్చినహామీ ఆచరణలోకిమాత్రం తీసుకురాలేక పోయాను. ఇరువురు కూడా ప్రతీ ≫2

## భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?


కర్ణాటకలో ఎన్ఐఎ సోదాలు జరుపుతున్న దృశ్యం

### కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌లలో ఎన్ఐఎ సోదాలు

### బళ్లారిలో ఎనిమిది మంది ఉగ్రవాదుల అరెస్టు, భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

### పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో లింకులున్నట్లు నిర్ధారించిన ఎన్ఐఎ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మధ్య ఆసియాతో పాటు యూరప్ దేశాలలో గతంలో వరుస పేలుళ్లకు పాల్పడిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు భారత్‌లో మరోసారి వరుస పేలుళ్ల జరిపేందుకు కుట్ర పన్నారు. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోమవారం భగ్నం చేసింది. ఈ సందర్భంగా బళ్లారిలో ఐసిఎస్ నాయకుడు మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన ఎన్ఐఎ అధికారులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో కర్ణాటక, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్కండ్‌లోని 19 చోట్ల సోదాలు కూడా నిర్వహించిన ఎన్ఐఎ అధికారులు ఐసిఎస్ కుట్రకు సంబంధించిన అనేక విషయాలను రట్టు చేశారు. భారత్‌పై నిషిద్ధ ఐసిఎస్ ఉగ్రవాదుల కుట్రలు ఆగడం లేదు. ఇప్పటి వరకు తమ సంస్థ తరపున ఉగ్రవాదులను భర్తీ చేసుకుంటూ వారిచేత పేలుళ్లకు పాల్పడిన ఐసిస్ తాజాగా ఏడాది క్రితం నిషేధానికి గురైన మరో ఉగ్రవాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. తమపై కేంద్రం నిషేధం విధించడంతో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తన పేరును పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాగా మార్చుకోగా ఈ సంస్థతో ఐసిఎస్ చేతులు కలిపి తాజాగా దేశ వ్యాప్తంగా పలుచోట్ల పేలుళ్లకు కుట్ర పన్నింది. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను ఎన్ఐఎ భగ్నం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎన్ఐఎ అధికారులు బళ్లారితోపాటు కర్నాటకలోని పలు ప్రాంతాలు, బిహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌ఘడ్, ఒడిషా, మహారాష్ట్రలోని పూణె, ≫2

## మళ్లీ ముసురుతున్న కరోనా

### రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. కేరళలో కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరిస్తూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. రానున్న పండుగల సీజన్‌లో వైరస్ కట్టడి చర్యలను ముమ్మరంగా చేపట్టాలని సూచించింది. ఇన్‌ఫ్లుయెంజా తరహా కేసులను జిల్లాస్థాయిలోనే నమోదు చేసి వాటిపై పర్యవేక్షణ ఉంచాలని తెలిపింది. కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు ఇటీవల కేరళలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర ఆరోగ్యశాఖ భారత్ సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను హెచ్చరించింది. అప్రమత్తంగా ఉంటూ, కొత్త కేసులపై నిఘా ఉంచాలని ఆదేశించింది. ఆర్‌టీపీసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలని వేరియంట్ తెలుసుకునేందుకు జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తాజా అడ్వైజరీలో కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.



## 'డాన్' దావూద్‌పై విష ప్రయోగం?

### తీవ్ర అస్వస్థతతో కరాచీలోని ఆస్పత్రిలో చేరిక

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పరారీలో ఉన్న అండర్ వరల్డ్ డాన్,ముంబయి పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీలోని ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. అతనిపై విష ప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లుగా ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట. మీడియా కథనాల ప్రకారం ..కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియాల కథనాల ప్రకారం కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే ఆ అంతస్తుకు అనుమతి స్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికార ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువులనుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరో వైపు, పాకిస్థాన్‌లో రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవ లకు అంతరాయం కలిగిట్లు తెలుస్తోంది. యూట్యూబ్,ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ,లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాక్‌మీడియా కథనాలు వెల్లడించాయి.

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణి




ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్‌కార్డుల పంపిణీని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

≫ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలువురు లబ్దిదారులకు సిఎం జగన్ నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేసారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు,నగరపాలక సంస్థల కమీషనర్లు,వైద్యాధికారులతో సిఎం జగన్ వర్చువల్‌గా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వహయాంలో వైద్య ఆరోగ్యరంగంలో పలు కీలక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నేటి నుంచి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేస్తారన్నారు.కనీసం ఇంటికి ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తామన్నారు.తద్వారా 1.48కోట్ల కుటుంబాలకు,4.52 కోట్ల మంది లబ్దిదారులకు ఆరోగ్యశ్రీసేవలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దిశ యాప్ తరహాలో ప్రతి ఇంటివారు విధిగా ఆరోగ్యశ్రీయాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలన్నారు.ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్,లబ్దిదారుని ఫోటో, కుటుంబ యాజమాని పేరు,ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్దిదారుని ఆరోగ్య వివరాలతో ఆభా ఐడి ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్‌కోడ్‌తో లాగిన అవ్వడం ద్వారా రోగి చేయించుకునే వ్యాధి నిర్ధారణ పరీక్షలు,తీసుకుంటున్న వైద్యం,చికిత్సలు,డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆస్పత్రులు,ఆ ఆస్పత్రులకు వేరేందుకు గూగుల్ మ్యాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు,ఆరోగ్యమిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు,తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు,సిబ్బందికి పూర్తి అవగాహన,మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు సులభతరం అవుతుందన్నారు.

ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం, ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్సను ప్రభుత్వం అందిస్తోందన్నారు.వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్)లో ఏపి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీకార్డులకు సంబంధించి ఈ-కెవైసీ చేయడం జరుగుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా వైద్యసేవల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం దళార్ల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక 104 సంచార వైద్యశాలతో వైద్యుల అనుసంధానం జరుగుతుందన్నారు.

ఒక వైద్యుడు ఆరోగ్య కేంద్రంలో ఉంటే మరొక డాక్టరు తనకు కేటాయించిన గ్రామాలలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్,పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకకు గర్వకారణమన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు.మందులు అయిపోయిన తరువాత వాటి కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరంలేకుండా విలేజ్ క్లినిక్స్,ఫ్యామిలీ డాక్టర్లతో అనుసంధానం చేసి నేరుగా ఇంటికే వచ్చి అందించే సదుపాయం కల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అరకొరగానే ఉండేవన్నారు.ప్రాణాలు నిలువుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏ విధమైన వెసులుబాటు లేదన్నారు.

ఆరోగ్యశ్రీ కోసం గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.1,304 కోట్లు వ్యయం చేసిందన్నారు.1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితి చేసారన్నారు.అందుకు భిన్నంగా తమ ప్రభుత్వం వైద్యం ఖర్చు రూ.1000దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చులేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో చికిత్స వ్యయం పరిమితిని పెంచామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అపరిమితంగా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.నెట్ వర్కు ఆస్పత్రుల సంఖ్య 2,304కి పెంపు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని తరువాత ఆస్పత్రులకు క్రమ తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ బకాయిలు రూ.680కోట్లు కూడా చెల్లించిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.మన రాష్ట్రంతో పాటు హైదరాబాద్‌లో 85,బెంగుళూరులో 35,. చెన్నయిలో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లు_లో చికిత్సలు ఆరోగ్య శ్రీ పరిధిలో జరుగుతున్నాయన్నారు.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోగులకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు ఇస్తున్నామన్నారు.వైద్యుల సూచన మేరకు ఎన్ని రోజులైనా ఆరోగ్య ఆసరా అందిస్తు_మన్నారు.ఇప్పటి వరకు ఆరోగ్య ఆసరా పరిధిలో 25,27,870 మందికి రూ.1,310 కోట్లు ప్రయోజనం కల్పించామన్నారు.చికిత్స పూర్తయి ఇంటికి వెళ్లే రోగులకు రూ.300 చార్జీలు అందిస్తున్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడైన అవినీతి జరిగినట్లు ఉంటే,తక్షణం 104 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.దీని ద్వారా జగన్‌కు చెబుదాం సమాచారం అందడం జరుగుతుందన్నారు,సంబంధిత పరిస్థితిని చక్కదిద్దు_తామన్నారు.ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు చేసి వినియోగిస్తున్నామన్నా_ర్రు.తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కలిపి అందుబాటులో ఉన్న మొత్తం వాహనాలు 2,204 అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్లు,పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్ల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

రూ.785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచినీటి ప్రాజెక్టు,పలాసలో కిడ్నీ రిసెర్చ్,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేసామన్నారు.గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీ పురం, రంపచోడవరం,బుట్టాయగూడెం,దోర్నాల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.పాడేరు,పార్వతీపురం,నర్సీపట్నం,గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పిల్లల హార్ట్ ఆస్పత్రిని తిరుపతిలో,మానసిక ఆరోగ్యకేంద్రాన్ని కడపలో,,కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని పలాసలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం జగన్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను తద్వారా ఆర్థికంగా పరిపుష్టమైన రాష్ట్రాన్ని రూపొందించాలనుకుంటున్నారన్నారు.దేశంలోనే ఎక్కడలేని రీతిలో సామాన్యులకు సైతం ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగనదన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ,వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముఖ్వా తిరుమల కృష్ణబాబు,డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్చువల్‌గా నెల్లూరు,విశాఖల నుంచి మం త్రులు గుడివాడ అమర్నాధ్, కాకాని గోవర్దన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ముర్మకు ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

## స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** శీతాకాల విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో... సోమవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... రాష్ట్రగవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా ఇతర అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు.

# 79 మంది ఎంపీల సస్పెన్షన్

≫ కారణంతో గత వారంలో 13 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. వీరితోపాటు ప్రివిలేజ్ కమిటీ వద్ద నివేదిక పెండింగ్‌లో ఉన్నందున మరో ముగ్గురు ఎంపిలు సస్పెన్షన్‌లో ఉన్నారు. మొత్తంగా 46 మంది ఎంపిలపై ఈ సమావేశాల్లో వేటు పడగా, వీరిలో 43 మంది భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్‌చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఎంపిలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి, ఆ పార్టీ ఎంపి గౌరవ్ గొగొయ్, డిఎంకె ఎంపిలు ఎ. రాజా, టిఆర్ బాలు, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు సౌగత్‌రాయ్, కల్యాణ్‌బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. తర్వాత స్పీకర్ ఓంబిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా, లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. గత గురువారం వారిపై వేటు వేశారు. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండన చేసినట్టయింది. మరోవైపు, రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమలులో ఉంది.

**లోక్‌సభ రేపటికి వాయిదా..**

'భద్రతా వైఫల్యం'పై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నాయియి. ఈ ఘటనపై కేంద్రం సభలో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ కార్యకలాలు స్తంభించాయి.

**రాజ్యసభ నుంచి 46 మంది ఎంపిల సస్పెన్షన్**

ఇదిలా ఉండగా రాజ్యసభలో నుంచి 46 మంది ఎంపిలను చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. శీతాకాల సమావేశాల వరకు ఈ సస్పెన్షన్ విధించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో స్తంభించిపోతున్నాయి. ఈ క్రమంలో పలుసార్లు ఇవాళ సభను ఛైర్మన్ వాయిదా వేశారు. సభ్యులను సర్దిచెప్పినా వినకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేశారు.

# వరుస భేటీలు

≫ అంశాన్ని ఆయన వారికి వివరించినట్లు చెబుతున్నారు.మరో నలుగురు ఎంఎల్ఏలతో మంగళవారం సిఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడే అవకాశం ఉందంటున్నారు.సిఎం జగన్ పలువురు సిట్టింగ్ ఎంఎల్ఏలను పక్కన పెడతారనే ఊహాగానాలు వస్తున్న దశలో ఆయన వరుసగా శాసన సభ్యులను పిలిపించుకుని మాట్లాడుతున్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగుతుంది. సోమవారం ఏడవ రోజున ఈ ఆందో ళనలో భాగంగా రాష్ట్రవ్యాప_్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు సీడీపీవో, మండల రెవెన్యూ, పరిషత్ కేంద్రాలు ఆందోళనలు చేస్తున్నారు.వారితో పాటుగా అంగన్‌వాడీ హెల్పర్లు ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.ప్రభుత్వం స్పందించే వరకు తాము ఆందోళన కొనసాగుతుందన్నారు.వేతనాల పెంపు, గ్రాట్యుటీ,ఫింఛను అమలు తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.తమకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు.గతంలో తెలంగాణా రాష్ట్రంకంటే రూ.వెయ్యి ఎక్కువగా జీతం ఇస్తామన్నారని,ఇప్పుడు ఆ మాట ఊసేత్తడంలేదన్నారు. సీఎం జగన్ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీనే మేము నేరవేర్చమని అడుగుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు అంటున్నారు.

# తెగిపోయిన రక్షణ 'వల'యం!

≫ సారి రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని టెండర్లు పిలవడమే తరువాయని చెబుతున్నారే తప్ప అమలులోకి తీసుకురావడం లేదు. కాలయాపన జరుగుతుండటంతో నానాటికి ఉప్పాడ తీరం కనుమరుగైపోతున్నది. 2004 ముందే టిడిపి ప్రభుత్వం హయాంలో ఉప్పాత తీర రక్షణకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ రాజశేఖరరెడ్డి పర్యటన ఉప్పాడ మీదుగా సాగడంతో సముద్ర కోత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం ఉప్పాడ తీర రక్షణకు చర్యలు చేపట్టారు. ఉప్పాడ తీరానికి రక్షణగా సుమారు రూ.12కోట్లతో జియోట్యూబ్ రక్షణ గోడ నిర్మాణానికి అప్పటి సంపర ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లెబ్బాయిరెడ్డి, కాకినాడ ఎంపి కేంద్ర రవాణాశాఖ సహాయమంత్రి మల్లిపూడడి మంగపతి పళ్ళంరాజులు శంకుస్థాపన చేశారు. నిర్మించిన ఈ రక్షణ గోడతో తీరాన్ని కొంతవరకు రక్షణ కలిగించింది. క్రమేపి ఉధృత కెరటాలతో నిర్మించిన రక్షణ గోడ నైలాన్ తాడులు తెగిపోవడంతో గోడ చెల్లాచెదురై పోయింది.ప్రస్తుతం గోడ ఆనవాళ్లు మాత్రమే మిగిలి నేతల హామీలా వెక్కిరిస్తోంది. రాజశేఖరరెడ్డి తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వర్మ మత్స్యకార గ్రామాల రక్షణకి చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. పలుమార్లు అధికారులను తీసుకువచ్చి తీరప్రాంత రక్షణకు తగిన చర్యలు తీసుకోవడానికి అంచనాలు రూపొందించడం కూడా జరిగిందని ఆయన మాటల్లోనే వివరించారు. ఆయన అధికారంలో ఉండగా ఆ హామీ అటకెక్కింది. మత్స్యకారుల రక్షణ మాత్రం కెరటాల మాటున నీటిమూటలాగే మిగిలిపోయింది. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పలుమార్లు రక్షణ గోడకు చర్యలు తీసుకుంటామని సముద్రం సాక్షిగా హామీలను గుప్పించారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు గడిచినా ఆ హామీ నేటికి కార్యరూపం దాల్చక పోవడంతో పాటు ఆ అవకాశమే లేదు. రెండు ప్రధాన పార్టీల ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మత స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్య అయిన సముద్రం కోత నుండి గ్రామాలను రక్షించడం కదలి కెరటం లాగే వచ్చి వెళ్లి పోతుందంటున్నారు.

# భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

≫ముంబాయి, నాగ్‌పూర్, జార్ఖండ్‌లోని ఇంకొన్ని ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. మొత్తం 19 చోట్ల ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. బళ్లారిలో ఐసిస్ తరపున కీలకంగా పనిచే స్తున్న మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో కలిసి ఎన్ఐఎ అధికారులు దాడులు చేశారు. దాడుల సందర్భంగా సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్, పదునైన కత్తులు, ఐఇడి బాంబులు, ఇంకొంత ఆయుధ సామాగ్రిని, భారత మిలటరీ యూనీఫాంలు పెద్ద ఎత్తున ఎన్ఐఎ అధికారులు జప్తుచేశారు. బళ్లారిలో జప్తు చేసిన మందుగుండు సామాగ్రితో వందల సంఖ్యలో బాంబులు తయారు చేయవచ్చని ఎన్ఐఎ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ మందుగుండు సామాగ్రిని ఎఫ్ఎస్ఎల్‌కు తరలించారు. ఉగ్రవాదులు తమ మధ్య సమాచార మార్పిడికి ఐఎం యాప్‌లను తొలిసారిగా వాడారని తేలింది, కుట్ర అమలు విషయాన్ని దీనిద్వారానే వారు మార్పిడి చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా పలుచోట్ల 1993 ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు పాల్పడాలని ఐసిఎస్ ఉగ్రవాదులు, పిఎఫ్ఐ ఉగ్రవాదులు కలిసి వ్యూహాలు రచించినట్లు ఎన్ఐఎ తేల్చింది. కాగా మహారాష్ట్రలో అంతకు ముందు వారం రోజుల క్రితం మహారాష్ట్రలో నిర్వహించిన దాడుల్లో 15 మంది ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేయగా వీరిని విచారించిన తరువాత వెలుగు చూసిన సమా చారం ఆధారంగా తాజా దాడులు నిర్వహించారు. పట్టుబడ్డ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.07, పూర్వాభాద్ర
రా.12.02, వ.ఉ.7.24-8.55,
దు.ఉ.8.44-9.28, 2) రా.10.47-11.38
శుభసమయం ఉ.5.30-6.15,మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉన్నత స్థానంలోని వారికి సలహాదారునిగా రాణించే సూచనలు.వాహన యోగ సూచన.

**వృషభం:** అవాంతరాలను అధిగమించి కార్యవిజయాలను సాధిస్తారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం:** మొండిబాకీలను రాబట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణా అంశాలు కలిసి వస్తాయి. అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి.

**సింహం:** కోపాన్ని ఆవేశాన్ని మీ అదుపులో ఉంచుకొనగలిగితే మంచి ఫలితాలు పొందుతారు.

**కన్య:** ఆర్థిక వ్యవహారాలలో నింపాదిగా వ్యవహరిస్తారు. ఋణాలు చాలావరకు తీరుస్తారు.

**తుల:** ఎగుమతి, దిగుమతి వ్యాపారులకు అనుకూలం. ఉద్యోగ అవకాశాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం:** సన్నిహితులలో ఒకరికి మీరు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** ఒకే చట్రంలో జీవితం మూస పోసిన విధంగా సాగుతోందని భావిస్తారు.

**మకరం:** ఆదాయ పరిధిని విస్తృత పరచుకోవడానికి క్రొంగొత్త మార్గాలు లభిస్తాయి.

**కుంభం:** అనాలోచిత నిర్ణయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**మీనం:** పజాసంబంధాలను మరింతగా విస్తృతపరచుకోవడానికి గాను ఆరాటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 863577
2nd Prize Rs.7000/- 86875
3rd Prize Rs.3500/-
03990 05897 11006 22105 25677
42840 45659 46276 94705 97756
4th Prize Rs.200/-
0101 1218 1705 4952 7299 7570 7593
8436 9051 9282
5th Prize Rs.100/-
0334 0585 0731 2170 3145 3809 4013
4446 5518 5754
6th Prize Rs.50/-
0242 1518 3097 4539 5577 7050 8985
0406 1688 3326 4551 5778 7117 9031
0644 1754 3592 4562 5819 7192 9126
0673 1772 3606 4721 6103 7503 9217
0766 1996 3699 4782 6126 7728 9469
0860 2010 3845 4818 6189 7814 9586
1242 2032 3958 4833 6210 7840 9608
1257 2039 3980 4936 6381 7860 9634
1267 2148 4002 4940 6710 7975 9689
1347 2151 4084 5044 6819 8092 9722
1390 2207 4133 5054 6846 8115
1400 2374 4326 5102 6855 8264
1476 2578 4367 5179 6872 8374
1477 2690 4477 5258 6894 8521
1504 2799 4537 5540 7020 8601

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 723625
2nd Prize Rs.7000/- 51058
3rd Prize Rs.3500/-
03111 13751 14116 20185 25962
30281 49616 52205 83261 97505
4th Prize Rs.200/-
0712 1227 1450 3620 4078 4638 5388
5609 5627 9960
5th Prize Rs.100/-
1266 2970 3464 3605 4270 5010 7076
8559 9233 9453
6th Prize Rs.50/-
0067 1436 3669 4975 6711 8258 9143
0134 1702 3712 5619 6862 8372 9225
0202 2165 3808 5834 6872 8497 9429
0251 2349 3929 5898 7051 8512 9441
0566 2656 3987 6035 7104 8562 9467
0671 2707 3998 6122 7158 8640 9472
0689 2942 4104 6187 7499 8641 9597
0720 3096 4130 6220 7535 8644 9746
0760 3239 4230 6223 7561 8796 9976
0829 3272 4272 6241 7594 8804 9977
1152 3302 4357 6345 7596 8838
1159 3329 4378 6394 7941 8869
1236 3455 4696 6466 7998 8894
1302 3482 4789 6585 8177 9023
1341 3524 4843 6695 8229 9069

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 136214
2nd Prize Rs.7000/- 26290
3rd Prize Rs.3500/-
40205 43797 55112 63994 66736
69252 75568 81277 88748 96579
4th Prize Rs.200/-
0474 1164 2792 3887 4400 4787 4914
6147 6521 9349
5th Prize Rs.100/-
1489 1490 2007 2381 3630 4879 7452
7592 8195 9706
6th Prize Rs.50/-
0049 1622 2583 3974 5386 6813 8797
0192 1738 2609 4090 5493 7349 8805
0264 1809 2872 4104 5587 7376 8862
0569 1887 3052 4134 5608 7482 9260
0868 1922 3070 4229 5655 7518 9311
1090 1928 3083 4356 5805 7540 9488
1129 1943 3162 4495 5819 7649 9591
1132 2070 3177 4587 6075 7803 9653
1196 2238 3226 4683 6220 7976 9835
1199 2337 3249 4694 6318 7994 9852
1280 2391 3425 4718 6327 8138
1496 2423 3554 4888 6680 8269
1548 2432 3642 4997 6689 8365
1593 2457 3854 5134 6700 8403
1603 2575 3918 5164 6800 8773

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 247441
2nd Prize Rs.7000/- 42333
3rd Prize Rs.3500/-
02937 14815 14924 20916 33017
44211 50247 60451 85344 90747
4th Prize Rs.200/-
1605 2574 4063 4552 5255 5799 6408
8423 9543 9680
5th Prize Rs.100/-
0828 4480 4976 5496 6477 6831 7737
8119 8264 9327
6th Prize Rs.50/-
0042 1540 3231 5467 6784 7706 8637
0098 1545 3304 5500 6829 7741 8801
0131 1554 3391 5577 6877 7775 8864
0250 1625 3420 5986 6895 7806 8992
0276 1643 3424 6162 6903 7859 9064
0417 1894 3460 6228 6928 7889 9334
0564 2002 3630 6241 6939 8095 9346
0713 2109 3731 6342 7089 8117 9480
0810 2288 3937 6427 7182 8120 9559
0854 2436 4260 6488 7256 8131 9733
1136 2907 4460 6535 7302 8255
1161 2932 4583 6543 7513 8366
1266 3083 4956 6550 7523 8463
1397 3137 5429 6593 7538 8477
1528 3183 5454 6715 7676 8485

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 316118
2nd Prize Rs.7000/- 14030
3rd Prize Rs.3500/-
08210 15726 23001 25337 32914
37126 52170 60575 90989 90997
4th Prize Rs.200/-
2069 2395 2584 5007 5107 5206 5494
6642 8475 9865
5th Prize Rs.100/-
1419 4588 5871 6009 6544 7819 8070
8241 8905 9973
6th Prize Rs.50/-
0172 2063 3602 4647 6267 7680 8784
0295 2175 3631 4750 6329 7760 8798
0437 2203 3755 5235 6359 7815 9044
0472 2366 3988 5458 6409 7942 9133
0494 2694 4041 5551 6451 7981 9374
0649 2730 4076 5658 6620 8128 9488
0701 2859 4156 5772 6641 8148 9607
0793 3006 4230 5866 6708 8171 9642
0980 3037 4299 5915 6749 8176 9813
1007 3066 4342 5996 7164 8181 9832
1442 3201 4400 6038 7243 8194
1627 3245 4448 6067 7315 8390
1819 3300 4504 6139 7376 8465
1869 3437 4523 6162 7497 8764
1884 3595 4578 6173 7586 8767

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 952312
2nd Prize Rs.7000/- 61294
3rd Prize Rs.3500/-
03280 08095 19566 20083 45246
51078 58883 83553 86774 88340
4th Prize Rs.200/-
0458 1916 3186 6085 6615 6904 7260
7420 7616 8563
5th Prize Rs.100/-
1906 2830 4088 5208 5607 5980 6589
7518 7772 9119
6th Prize Rs.50/-
0014 1252 2448 3871 5317 6945 8911
0025 1321 2505 4098 5332 7107 9108
0040 1331 2530 4106 5678 7135 9228
0058 1533 2597 4155 5688 7198 9315
0103 1588 2633 4222 5929 7267 9470
0106 1730 2738 4289 5977 7402 9585
0141 1868 2899 4469 6139 7527 9683
0168 1884 2970 4538 6163 7671 9822
0236 1988 3065 4629 6195 7907 9839
0844 2090 3449 4833 6198 8102 9890
0898 2112 3549 4879 6676 8211
0927 2199 3562 4947 6763 8529
1045 2204 3690 4964 6769 8668
1088 2346 3781 5080 6869 8779
1211 2404 3789 5223 6898 8792

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 482349
2nd Prize Rs.7000/- 02802
3rd Prize Rs.3500/-
02012 03465 11270 16201 24631
35393 65304 75681 76608 85255
4th Prize Rs.200/-
0585 2381 5268 5359 5882 7772 8431
8706 9825 9913
5th Prize Rs.100/-
1272 1334 1625 2387 3446 3853 5504
6753 9351 9616
6th Prize Rs.50/-
0014 1641 3622 4992 6083 7153 8841
0042 1788 3689 5033 6491 7242 8872
0092 1996 3714 5238 6500 7280 9051
0203 2041 3906 5432 6620 7368 9068
0283 2307 3998 5500 6652 7508 9237
0323 2764 4035 5512 6686 7579 9270
0558 2803 4079 5596 6747 7729 9425
0696 2862 4097 5598 6837 7827 9764
0839 2940 4145 5712 6855 8103 9945
0906 3002 4224 5723 6934 8110 9989
0963 3065 4558 5730 6986 8428
1068 3124 4611 5785 7041 8432
1078 3314 4801 5788 7062 8690
1230 3460 4872 5796 7071 8701
1322 3468 4920 6075 7123 8801

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 396349
2nd Prize Rs.7000/- 03603
3rd Prize Rs.3500/-
08797 17818 24559 25027 41852
42094 53470 71836 78341 89938
4th Prize Rs.200/-
0325 0977 0998 3164 4190 4963 7835
8453 8759 9580
5th Prize Rs.100/-
0877 1994 3717 4436 6238 7203 7217
7421 8439 8505
6th Prize Rs.50/-
0101 2180 3914 5123 6242 8177 9578
0223 2339 3937 5175 6289 8231 9624
0244 2465 4033 5454 6398 8289 9653
0247 2476 4416 5555 6423 8342 9698
0464 2924 4461 5675 6450 8411 9718
0721 2957 4520 5683 6459 8494 9721
0810 3003 4573 5707 6484 8623 9755
0828 3136 4628 5717 6763 8657 9934
0860 3375 4688 5927 6872 8683 9963
0945 3596 4727 5980 6968 8702 9974
1365 3636 4826 6132 7127 8707
1470 3652 4869 6153 7214 8853
1627 3669 4958 6163 7560 9125
1965 3761 4966 6173 7587 9147
2032 3815 4976 6207 8110 9435

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 328253
2nd Prize Rs.7000/- 24114
3rd Prize Rs.3500/-
00716 07522 32471 36545 48944
49121 63235 77833 78036 83379
4th Prize Rs.200/-
0561 0994 1017 2264 2292 3554 5019
5443 5728 9438
5th Prize Rs.100/-
0085 0755 2597 2894 2920 5101 5953
6686 8821 9970
6th Prize Rs.50/-
0194 1450 2923 4222 6418 7548 8895
0205 1860 3111 4334 6476 7839 9037
0334 2014 3157 4667 6514 7912 9107
0411 2033 3368 4770 6541 8003 9125
0433 2087 3424 4837 6871 8007 9216
0477 2255 3427 5099 6885 8251 9658
0516 2270 3520 5535 6894 8255 9708
0532 2353 3605 5685 6988 8368 9748
0619 2361 3793 5797 7038 8455 9828
0703 2393 3848 5820 7044 8545 9939
0848 2595 3862 5894 7065 8578
0993 2606 3930 5919 7239 8787
1012 2650 4071 5975 7268 8820
1198 2777 4195 6299 7326 8841
1327 2877 4206 6399 7481 8878

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 536387
2nd Prize Rs.7000/- 42813
3rd Prize Rs.3500/-
02350 18572 20361 34790 44257
57310 67957 71362 71707 96647
4th Prize Rs.200/-
0117 2675 3102 4527 4615 5182 6559
6586 6924 7317
5th Prize Rs.100/-
0817 1791 2235 2310 2744 3094 6427
7907 8288 9115
6th Prize Rs.50/-
0026 1764 2991 4827 6332 7432 8983
0234 1952 3128 5054 6357 7504 8998
0297 2054 3203 5066 6364 7564 9040
0420 2133 3234 5086 6379 7600 9159
0519 2193 3299 5091 6428 7911 9398
0566 2335 3427 5238 6579 8039 9434
0660 2391 3483 5283 6587 8104 9438
0747 2392 3554 5314 6640 8203 9453
0857 2394 3809 5398 6728 8220 9454
0876 2397 3956 5418 6751 8417 9768
1094 2612 4204 5420 6811 8424
1242 2626 4362 5538 6895 8757
1260 2645 4445 5632 7014 8768
1517 2745 4583 5917 7142 8849
1673 2975 4624 6176 7425 8934

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 831745
2nd Prize Rs.7000/- 86594
3rd Prize Rs.3500/-
18273 29948 31617 42345 42743
53427 64116 64815 75772 97344
4th Prize Rs.200/-
0830 1442 2116 2574 3851 4081 7216
7934 9073 9972
5th Prize Rs.100/-
1294 2457 3334 4397 4487 5813 7989
8452 8598 9883
6th Prize Rs.50/-
0030 1346 2750 4820 6742 7938 9129
0130 1382 2756 4903 6822 8031 9141
0174 1445 2947 5122 6838 8043 9241
0277 1506 3124 5219 7091 8227 9461
0322 1548 3653 5284 7114 8301 9500
0344 1595 3654 5653 7234 8443 9516
0436 1824 3671 5815 7291 8467 9653
0451 1937 3724 5873 7420 8494 9768
0481 2058 3750 6145 7532 8498 9828
0574 2134 3986 6153 7550 8516 9992
0992 2190 4179 6291 7602 8522
1012 2332 4231 6306 7623 8684
1056 2340 4415 6537 7714 8797
1092 2531 4524 6632 7735 8931
1261 2534 4579 6646 7783 8954

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 685127
2nd Prize Rs.7000/- 63150
3rd Prize Rs.3500/-
17155 17742 28154 39606 41701
52588 63810 74618 85653 96431
4th Prize Rs.200/-
0390 0933 2324 2342 4670 5498 5951
6938 7548 8971
5th Prize Rs.100/-
3316 3963 5883 5934 6440 6751 7818
9367 9501 9859
6th Prize Rs.50/-
0104 1621 3309 5105 6296 7687 9036
0209 1625 3311 5123 6363 7791 9037
0275 1749 3366 5167 6423 7839 9058
0281 1763 3626 5205 6818 7986 9209
0348 1788 3992 5216 6840 8041 9230
0366 1826 4148 5228 6902 8060 9658
0452 2036 4172 5378 6997 8093 9673
0476 2129 4202 5395 7112 8135 9786
0559 2169 4425 5466 7126 8474 9819
0631 2406 4431 5642 7242 8561 9820
1041 2444 4878 5872 7314 8628
1095 2456 4903 5981 7359 8719
1303 2700 4905 6109 7440 8758
1382 2886 4981 6272 7645 8831
1596 3027 5010 6283 7668 8948

# 23నుండి పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు

**టోకెన్, టిక్కెట్ ఉన్న భక్తులకే ఆలయంలోనికి ప్రవేశం**

**ఎలాంటి సిఫార్సులేఖలు అంగీకరించం**

**పదిరోజుల దర్శనంలో ఒకే ఫలితం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో పాటు మరో ఎనిమిదిరోజులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరిచి భక్తులకు దర్శనం కల్పిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే భక్తులు పుణ్యప్రదంగా, అదృష్టంగా భావిస్తారు. ఈనెల 23వతేదీ శనివారం వేకువజామున నుండి జనవరి 1వతేదీ సోమవారం అర్ధరాత్రి వరకు ఆలయంలోపల వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతామన్నారు. పదిరోజుల పాటు ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలకు, సామాన్యభక్తులకు కల్పించనున్న దర్శనాలు, సౌకర్యాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిషోర్, సిఇ నాగేశ్వరరావు, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఎఒ శేషశైలేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారాలను తెరచి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. జనవరి 1వతేదీ అర్ధరాత్రి 12గంటలకు ఈ వైకుంఠద్వారాలను మూసివేస్తామన్నారు. పదిరోజుల దర్శనాలకు తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**స్వయంగా వచ్చేవే విఐపిలకు బ్రేక్‌దర్శనాలు:** వైకుంఠద్వార దర్శనాలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే వారికోసం పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారిచేస్తామని ఇఒ ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి సిఫార్సులేఖలు అంగీకరించబోమన్నారు. గతంలోలాగే ఈ ఏడాది కూడా విఐపిలకు దర్శనాలు ఉంటాయన్నారు. పదిరోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు 24గంటల ముందు మాత్రమే తిరుమలకు రావాలని, అప్పుడే ఆలయంలోనికి అనుమతిస్తామన్నారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చని,అయితే దర్శనం కల్పించలేమన్నారు.తలనీలాలు సమర్పించి ఇతర సందర్శనీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. టైమ్ స్లాట్ టోకెన్లుపొందిన భక్తులు దర్శన సమయానికిమాత్రమే ఆలయంలోనికి రావాలని కోరారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టోకెన్లజారీ:** తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి టోకెన్లను తిరుపతిలోని 9 కేంద్రాల్లో 90 కౌంటర్లద్వారా టోకెన్లు పూర్తయ్యేవరకు 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామన్నారు. టోకెన్లు కలిగిన భక్తులకు తిరుమలలో గదులు కేటాయించడం జరుగుతుందన్నారు.తిరుమలలో గదులు పరిమితంగా ఉండటంతో తిరుపతిలోనూ బసచేయాలని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి 23వతేదీ ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారని, 24వతేదీ ద్వాదశి ఉదయం చక్రత్తాళ్వార్‌కు పుష్కరిణిలో చక్రస్నానం మహోత్సవం జరుగుతుందని తెలిపారు. పదిరోజుల్లో ఏరోజు స్వామి వారిని దర్శించుకున్నా ఒకే ఫలితం లభిస్తుందని చెప్పారు.

# తిరుమల సమాచారం



## గవర్నర్ జస్టీస్ నజీర్‌కు సాదరస్వాగతం: నేడు వెంకన్న దర్శనం

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడి రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేయనున్న గవర్నర్ మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. గవర్నర్ పర్యటనతో టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా తిరుపతిలో జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో గవర్నర్ పాల్గొని యాత్ర రథాలను ప్రారంభించారు.

## వెంకన్న ఆశీస్సులకోసం ధనుర్మాసంలో పాదయాత్ర

### కాలినడకన అన్నమయ్యమార్గంలో తిరుమలకు ఆకేపాటి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై వేలకీర్తనలు రచించి ఆలపించిన పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడచిన కాలిబాటలో ప్రతి ఏడాది నడచుకుని వచ్చి దేవదేవుని దర్శించుకోవడం ఆనవాయితీ అని ఉమ్మడి కడపజిల్లా జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. ధనుర్మాసంలో పవిత్రంగా కాలిబాట మార్గంలో వేలాదిమంది స్థానికులతో కలసి నడచిరావడం స్వామివారి అనుగ్రహమేనని విశ్వాసం వెలిబుచ్చారు. మూడు రోజులు కాలినడకన వచ్చి సోమవారం సాయంత్రం తిరుమల పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం వద్దకు చేరుకున్నారు.ఇక్కడ ఆయనకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. సుమారు 3వేలమంది భక్తులతో కలసి నడచి వచ్చిన ఆకేపాటిని పలకరించి స్వామివారి దర్శనం వివరాలు తెలుసుకున్నారు.

వీరంతా సాధారణ దర్శనంలో క్యూలైన్లో వెళ్ళి ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# పరిశ్రమలకు నిలయం, పోరాటాల గడ్డ

**ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు**



శ్రీకాళహస్తిజిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న నాగసుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమని, అలాగే ఆది నుంచి పోరాటాల గడ్డ అని ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు పేర్కొన్నారు. ఇక్కడి మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఏఐటియుసి జిల్లా మహాసభలు జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి నియోజకవర్గ పాలనలో అరాచకాలు పెచ్చుపెరిగాయని,కార్మికులకు న్యాయం జరగటం లేదని కార్మిక పోరాటాలను ఉధృతం చేయటానికి సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.మహాసభల్లో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శిమురళి, ఉమ్మడి చిత్తూరుజిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి మాట్లాడారు.104 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియూసి తిరుపతి జిల్లా మహాసభలు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమన్నారు. ఉద్యామాలకు అడ్డాగా ఉందన్నారు.ఇలాంటి చోట సంఘ నిర్మాణం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ విస్తరణకు కొత్త సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను గురించి వక్తలు వివరించారు. కార్మిక వర్గాలపై పాలకులు వివక్షత చూపతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలకుల నియంతృత్వ పోకడలతో సమ్మె హక్కును కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారానికి పాలకులు స్పందించనపుడు శాంతియుతంగా సమ్మెలు, ఆందోళనలు చేయటం జరుగుతుందని దానిని కూడా కాలరాయటం దారుణమన్నారు. ఇలాంటి తరుణంలో అసం ఘటిత కార్మికులు ఏకత్రాటిపైకి వచ్చి పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలన్నారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రంగా ఉందని ఇక్కడ ఏఐటియూసిని తిరుగులేని శక్తిగా కార్మికులకుఅండగా నిలిచేందుకు ప్రతి కార్మికుడు సహకరించాలని సమావేశంలో వక్తలు పిలుపు నిచ్చారు.నేడు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు చోటు చేసుకున్నాయని వీటికి సంబంధించి ప్రతి కార్మికునికి అర్థమయ్యేలా చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేడు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే అంగన్‌వాడిలకు అండగా ఏఐటియూసి ఉద్యమంలోకి దిగుతుందని సభల్లో ప్రకటించారు.ఈ సభా కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, జిల్లా ఆఫీసు బేరర్స్ ఉలిపి శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్, శివకుమార్, ఎన్‌డి రవి, వైయస్ మణి, శివ, కే.వై.రాజా, చల పతి, చంద్రబాబు, చాముండేశ్వరి,ఉదయ్, చంద్రయ్య, నాగేంద్ర, జాన్, కత్తిరవి,శశికుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యనుగొంతు కోసి హత్య చేసిన భర్త

### కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:**భార్యపై అనుమానంతో భర్త భార్యను గొంతు గోసి హత్య చేసిన సంఘటన సోమవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరులోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలోగల పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో సంతోషమ్మ(30) ఆమంచి బాబు అనే ఇరువురు దంపతులు కాలనీలో నివసిస్తున్నారని, ఏమైందో గాని సోమవారం ఉదయం 9గంటల సమయంలో భర్త ఆమంచి బాబు భార్య సంతోషమ్మను గొంతు కోసి హత్య చేసి బాత్రూమ్‌లో పడవేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలియగానే సింగరాయకొండ సీఐ రంగనాథ్,ఎస్సై ఖాదర్‌భాషా పోలీసు సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించిన ఇంధన శాఖ అధికారులకు సిఎం జగన్ అభినందన

## వరుసగా ఎపికి రెండోసారి జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023 అవార్డు



జాతీయ స్థాయిలో సాధించిన ఇంధన సామర్థ్య అవార్డుతో సీఎం జగన్‌ను కలిసిన అధికారులు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఇంధనశాఖ అద్భుతాలను సాధిస్తున్న ఆ శాఖ అధికార యంత్రాన్ని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు. ఏపీకి అత్యుత్తమ ఇంధన సామర్థ్య అవార్డు లభించింది.ఇటీవల ఢిల్లీ ్లలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేతుల మీదుగా ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ ఈ అవార్డును అందుకున్నారు.ఆయనతో ఏపీఎస్ఈసీఎం చీఫ్ ఎగ్జ్క్యూటివ్ ఆఫీసర్ బిఏవీపీ కుమార్‌రెడ్డి అవార్డు ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం విజయానంద్ ఈ అవార్డును సీఎం జగన్ కలిసి చూపించారు. ప్రతిష్టాత్మక జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023ని మన రాష్ట్రానికి వరుసగా రెండవ పరా ్యయం లభించినట్లు వివరించారు.వారిని సీఎం జగన్ ప్రశంసిస్తూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇటువంటి మరిన్ని విజయాలను ఇంధన శాఖ సాధించాలని సీఎం జగన్ అన్నారు.ఇంధన నియంత్రణ,పొదుపు అత్యంత అవశ్యకంశాలు అన్నారు.ఏపీలో ఇంధన ఉత్పాదక సామర్థ్యంలో ఇన్నోవేటీవ్ ఆలోచనలను అమలు చేయాలన్నారు.

డిస్కం అధికారుల నడుమ సమన్వయత ఉంటే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఇంధన శాఖ అధికారులు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు,ఏపీ ట్రాన్స్‌కో జెఎండీ(విజిలెన్స్, సెక్యూరిటీ) తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

**లారీతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**పోలీసుల అదుపులో 16 మంది తమిళనాడు వాసులు**

**సత్యవేడు, డిశంబరు 18, ప్రభాతవార్త: తిరుపతి** జిల్లా సత్యవేడు మండలంలోని ఇందిరానగర్ వద్ద ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకున్న ఓప్రయివేట్ ఎర్రచందనం గోడౌన్ నుండి ఎర్రచందనం దుంగలను చోరీకి పాల్పడి, లారీలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుండగులుపై సోమవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సినీఫక్కీలో లారీని వెంబడించి లారీతో సహా నాలుగు టన్నులకు పైగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచదనం అక్రమ రవాణాకు పాల్పడిన 16 మంది తమిళనాడు ప్రాంతానికి చెందిన ఎర్రచందనం అక్రమరవాణా దొంగల ముఠా సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం. ముందస్తు సమాఛారంతో వారం రోజులుగా ఇక్కడే పాగా వేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు, సోమవారం వేకువజామున ఎర్రచందనం గోడౌన్ కాపలాదారులను కట్టివేసి ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడిన దుండగులపై చాకచక్యంగా దాడులు నిర్వహించడం జరిగింది. దాదాపు 30మంది టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు ఈ దాడుల్లో పాల్గొనగా, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈకేసును స్థానిక పోలీసులకు అప్పగించారు.

# మృత్యుంజయునికి అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఒక ఉత్సవం నిర్వహించడం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చక ర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణ లతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

# వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలతో ఉయ్యాల జంపాల

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపణ

**పార్వతీపురం (మన్యం జిల్లా) డిసెంబర్ 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపించారు. సోమవారం ఆమె పార్వతీపురంలోని స్థానిక అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను సందర్శించారు. టిడ్కో గృహాలను 2000 సంవత్సరంలో అందించాల్సి ఉండగా ఇప్పటికీ పూర్తి అవ్వకపోవడంపై ఆమె మండిపడ్డారు. టిడ్కో అధికారులు ఇళ్ళ నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆమెకు చెప్పారు.అయితే, ఇప్పటికి కరెంటు పనులు, ప్లంబింగ్ పనులు పూర్తవ్వ లేదని, ఇవన్నీ పూర్తి కాకుండా ఎలా అంద చేగలరని ఆమె ఈ సం దర్భంగా అధికారులపై మండిపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం. 51/2023-24 తేది: 11.12.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజి డివిజన్, భీమవరం పరిధిలో వివిధ పనులు చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. పని విలువ : రూ.7.70 లక్షలు. టెండర్లు తీసుకొను ఆఖరు తేది: 01.01.2024 మ.3గం.ల వరకు. తదుపరి సమాచారం కొరకు www.ape-procurement.gov.in సందర్శించగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజి డివిజన్, భీమవరం.
DIPR.No. 12078/CL/Advt/1/1/2022-23 తేది: 18.12.2023

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఇ-వేలం ప్రకటన
No.PSOCII/25/e-auction/2023-24, తేది: 16.12.2023
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన కరీంనగర్ & ఉప్పల్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్/టైర్లు/టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) కరీంనగర్ (KRMR) : 20.12.2023, 2) ఉప్పల్ (HZ/UPL) : 28.12.2023. ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్: https://tsrtc.telangana.gov.in (Tenders)ను చూడగలరు.
సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
DIPR.No.8754-PP/CL/Advt/1/2023-24, తేది: 18.12.2023



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన కృష్ణాజిల్లా పెడన నేతలు

# సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన నేతలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ కీలకనేతలు సోమవారం సీఎం జగన్ సమక్షంలో అధికార వైఎస్సార్సీలో చేరారు.తన మజిలీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. పెడనకు చెందిన యడ్లపల్లి రామ్‌సుధీర్‌తో పాటుగా లోకేష్,పొలగాని లక్ష్మీనారాయణ,మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్‌లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం యడ్లపల్లి రామ్‌సుధీర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల మనోభావాలతో సంబంధం లేకుండా టీడీపీలో జనసేన దాదాపు కలిపేసిన పవన్ కల్యాణ్ తమను నమ్మించి మోసగించాడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే పవన్,టీడీపీ నేత చంద్రబాబుతో కలిసి వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తాము రాజకీయాల్లో ఉన్నంత కాలం సీఎం జగన్ వెంటే నడుస్తామన్నారు. ఇప్పటి వరకు పవన్‌తో కలిసి నడిసి తప్పు చేసామన్నారు.రాజకీయాలకతీతంగా అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు,మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ విధానాలు నచ్చకనే ఇప్పటివరకు ఆయనను వెన్నంటి ఉన్నవారంతా జనసేన నుంచి బయటకు వస్తున్నారన్నారు.పార్టీలోకి నూతనంగా వచ్చిన వారందరికి ఆయన స్వాగతం పలికారు.

# విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్ధిగా బిసిని నిలబెడితే స్వాగతిస్తా: కేశినేనినాని



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటుకు బిసిని తెలుగుదేశం అభ్యర్థిగా నిలిపితే స్వాగతిస్తానని ఎంపీ కేశినేని నాని స్పష్టం చేసారు.కాల్‌మనీ రాకెట్లుగాళ్ళను, భూకబ్జాదారులను బీసీ అభ్యర్థుల పేరిట నిలబడితే పరిస్థితులు మరో విధంగా ఉంటాయన్నారు. పార్టీల మధ్య పొత్తులపై విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పొత్తులు కొత్తకాదన్నారు. బిజెపి కూడా అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. భావ సారూప్యత ఉన్న పార్టీలు కలవడం ద్వారా ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. ప్రాంతం, రాష్ట్రం,దేశం మంచి కోరుకునే వారు కలుస్తారన్నారు. కొన్ని సార్లు పొత్తులపై కొంతమంది విమర్శలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ జనసేన కలిసి పని చేస్తాయని కేశినేని నాని స్పష్టం చేశారు. బీసీ లంటే నీతి, నిజాయతీతో పని చేసేవారు. మా గోగుల రమణ ఐదేళ్ల డిప్యూటీ మేయర్‌గా నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్, గూండాగిరీలు ఉన్న వాళ్లు బీసీలు కాదు.నిరుపేదలు అయినా క్యారెక్టర్ ఉంటే కాళ్లకు దండం పెడతాం.ప్రజలను పీడించి, అక్రమంగా వేలకోట్ల రూపాయలుదోచుకున్న వారు బీసీలు కాదు. పార్టీకోసం పనిచేసే బీసీలు విజయవాడలో చాలా మంది ఉన్నారు.ఇటువంటి వారి గెలుపునకు నేనే పనిచేస్తా అని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. టీడీపీలో కొందరు భూకబ్జాదారులు, అవినీతి పరులన్నారని,వారిని పార్టీకి దూరంగా ఉంచడం మంచిదన్నారు.

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్


# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞా లేకుండా పెరిగిపోతున్నాయి. ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పదేపదే పాలకులు అధికారగణం చెప్తున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ముఖ్యంగా కేంద్ర పెద్దలు ఈ ధరల విషయంలో తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలు ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరొక పట్టణంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు, కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు.రైతువద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరుగుతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు.కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి గిట్టుబాటు ధర ఇప్పించి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతులు, వినియోగదారుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు, నిరసనలు చేశారు.కొన్నిచోట్ల దాడులకు కూడా పాల్పడింది నిజమే కావొచ్చు. కేసులు పెట్టి రైతులను వేధిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం,ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసించే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు,ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులుగా నేతల బంధుమిత్రులనో, తమ తోకలు,బాకాలుగా ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు.మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసంగా రూపాంతరం చెందాయి.ఇందులో ప్రజలతోతిరస్కరించబడినవారు,ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు,ప్రజాసేవ అంటే ఏమిటో తెలియవారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు.పాలకులు దయాదాక్షిణ్యాల మీదఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రంగానే కాదు అవి దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నారు. దీంతో రైతు నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఇక ఇటీవల కాలంలో రైతుల పేరుతోనే గ్రామాల్లో సరుకులు నిలవచేసుకొని కృత్రిమ కొరతసృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్లోకి దించుతున్నారు. పప్పుదినుసులే కాదు మిర్చిలాంటి వాణిజ్యపంటల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి.నూనెల పరిస్థితిచెప్పాల్సిన పనిలేదు.యేడాది వ్యవధిలో కందిపప్పు ధర యాభైశాతం పైగా పెరిగితే, బియ్యం ఇరవైఐదుశాతం వరకుపెరిగింది. మొత్తం పది, పన్నెండు రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి.పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పట్టించుకునే తీరిక అధికారగణానికి లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తున్నది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్‌ధరలు వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావంచూపుతున్నాయి.పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది.అటు వినియోగదారులు,ఇటుఉత్పత్తిదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులోకానీ,ఇటు శాసనసభలో కానీ గత రెండేళ్లుగా ఎన్నిసార్లు చర్చజరిగింది? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్నచర్యలు ఏమిటంటే శూన్యమనే చెప్పొచ్చు.వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం.అలాగే కమిషన్‌ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేదికూడా నిజమే.అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాది రూపాయలు జీత భత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి?అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం,రాజకీయ జోక్యంకారణంగా ఈ పరిస్థితి దాపురిస్తుందన్నదనే విమర్శలను కొట్టివేయలేం.ఒక్క విష యం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడి పోతున్నారు.పరిమిత ఆదాయం లేని నల్లధనస్వాములను గూర్చిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని, ప్రజలు, నెలసరి పరిమిత ఆదాయం గల జీతగాళ్ల పరిస్థితి అయోమయంగా మారిపోతున్నది.



అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

సెసిల్



బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.

జాన్ ఎఫ్.కెనడీ

## ప్రజావాక్కు



### మార్పుకు కొలమానం

**దేశవ్యాప్తంగా** ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లలో ఎక్కడోతప్ప 70శాతానికి మించిఓట్లు పోలవడం లేదు. చాలాచోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది. ఇది ప్రజాస్వామ్య దేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే. ఇక ఓటు వేసిన 70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగ ఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతంఎంత? 60శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంత మంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా? ఉన్న నాయకుల్లో బెటర్ ఆప్షన్‌గా ఎవరినో ఒకరిని ఎన్నుకోవడం తప్పనిసరి చేయాల్సిన పరిస్థితుల్లో నోటా ఆప్షన్ విధానం ప్రజలకు మంచి చెడు బేరీజు వేసుకునే శక్తిని కూడా కోల్పోయేలా చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఈ విషయం గురించి తప్పనిసరిగా ఆలోచించాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నాణ్యమైన మందులు ఇవ్వండి

**గంపెడు** ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలురు రమణారావు, అక్కరాపల్లి, విజయనగరం జిల్లా

### నిరాశ మిగిల్చిన కాప్ సదస్సు

**ఎప్పటిలాగే** వాతావరణ సదస్సు మళ్లీ నిరాశనే మిగిల్చింది. ఒక్క శిలాజ ఇంధనాలు లాస్ డ్యామేజ్ ఫండ్ గురించి చర్చ జరిగిన అభివృద్ధిచెందిన దేశాలనుండి స్పష్టమైన హామీ రాబట్టడంలో కాప్ విఫలం అయింది. అంతేకాదు లాస్ డ్యామేజ్ ఫండ్‌కి నిధులు పోగేయ్యాలి అనుకున్న లక్ష్యంలో 0.2 శాతం మాత్రమే నెరవేరడం విచారకరం. లక్ష్యాలు గొప్పగా ఉన్నా ఆచరణలో మాత్రమ నెమ్మదిస్తోంది. ఐస్‌ల్యాండ్ దేశాలు ఈకాప్ డ్రాఫ్ట్‌ను మృతశాసనంతో పోల్చాయి అంటేనే పరిస్థితి అర్థమవుతుంది. పైపెచ్చు అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బొగ్గు వినియోగం తగ్గించాలని విచిత్ర వాదన చేస్తున్నాయి. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. మరి గ్లోబల్ ఏమిషన్‌లో 60 నుండి 70శాతం ఎమిషన్ అభివృద్ధి చెందిన దేశాల నుండి మాత్రమే లభిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### మానవత్వం పరిమళించాలి

**మానవజాతి** పవిత్రమైనది.ఉత్తమైనది. అంతేకాదు చాలా విలువైనది కూడా. అలాంటి విలువైన మానవత్వాన్ని నేడు మనం విస్మరిస్తున్నాం.మానవతా లక్షణాలనుమరచిపోతున్నాం. మానవుల మధ్య మానవుడే మృగంలా ప్రవర్తిస్తున్నాడు.రాక్షసుడుగా జీవిస్తున్నాడు.అందుకే దేశంలో అలజడులు ఏర్పడుతున్నాయి. పవిత్రమైన హృదయం ప్రశాంతనిచ్చే కోవెల లాంటిది. మనలో మనవత్వాన్ని పంచగలిగినంత ఆత్మీయత, అనురాగం నిండి ఉండాలి. మంచి ఆలోచనలు, నడవడిక కలిగి మంచి పనులూ చేస్తుంటే భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది. శరీర శుభ్రత,దుస్తులశుభ్రత ఉన్నంతమాత్రాన ప్రయోజనం ఉండదు.మన మనసును పవిత్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే చుట్టుపక్కల వాళ్లను ప్రేమించగలుగుతాం.సమాజంలో అక్రమం,అధర్మం,అన్యాయాలు నశిస్తే మానవత్వం పరిమళిస్తుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎందుకింకా ఆలస్యం?

**తెలంగాణ** రాష్ట్రం ఏర్పడడానికై సాగించి సమరంలో అందెశ్రీ విరచిత జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఉర్రూతలూగించింది. అప్పటి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయానికి బదులుగా ప్రతిరోజూ ప్రార్థనా సమయంలో పాఠశాలల్లో జయజయహే తెలంగాణ గీతం మారుమ్రోగింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ఒక శ్వాసగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల నుండి కూడా ఈ గేయాన్ని ఇంకా రాష్ట్ర గేయంగా ప్రకటించకపోవడం దురదృష్టకరం. కాబట్టి ఈ ప్రభుత్వమైనా వెంటనే ఈ గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించి తెలంగాణ కవులకు సముచిత గౌరవం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిలా

### మానిటరింగ్ కమిటీలు

**తెలంగాణ** రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీలు, వికలాంగుల కమిటీలను ప్రతినెల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రస్థాయిలో కూడా మానిటరింగ్ కమిటీలను నియమించాలి. అనుభవజ్ఞులను, సామాజిక కార్యకర్తలను, ఉన్నత విద్యావంతులను, మానిటరింగ్ కమిటీలలో నియమించాలి. కమిటీలను నియమించడమే కాదు. వాటిని అమలు చేసే విధానంలో కూడా మార్పురావాలి. ప్రతి నెల కమిటీలు, సమావేశాలు ఏర్పాటు చేయడం వలన ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరమార్గాలు చూపవచ్చు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే!

*ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది. ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీనమైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం.*



డాక్టర్ కత్తి పద్మారావు

తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి అనే ప్రకటన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో రెడ్డివర్గం 10 సంవత్సరాల తర్వాత వారికి వచ్చిన రాజ్యాధికారం గురించివాళ్లుఉత్సాహపడుతున్నారు. నిజానికి అంతకుముందు చాలా కాలం రెడ్లరాజ్యమే నడిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కువ మంది రెడ్లేపరిపాలించారు. సంజీవ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నెదురమల్లి జనార్ధన రెడ్డి, అంజయ్యరెడ్డి, వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఇలా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా రెడ్లే పాలించారు. కొంతకాలం కమ్మవారు పాలించారు. ఎన్టీరామారావు, నాదేండ్ల భాస్కరరావు, నారా చంద్రబాబు నాయుడు ఇలా కమ్మవారుకూడా పాలించారు. దామోదర్ సంజీవయ్య కొంతకాలమే పాలించారు.ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల నుండి మనం గుణాత్మకమైన మార్పును ఆశించలేం. సహజంగా రెడ్లు ఢిల్లీకి లోబడే సామంత రాజుల స్వభావం ఉన్నవారు, అందుకు వారు స్వతంత్రమైన పాలన చేస్తారనే నమ్మకం ఎప్పటికీ లేదు.కానీ తెలంగాణ కోసం పోరాడేకాలంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తెలంగాణ పోరాట సమితితో కలిసి పోరాడింది. అప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే పరిపాలనా పాలకునికి దగ్గరగా ఉంటుందని అన్ని జిల్లాలు ముఖ్యమంత్రులు, మంత్రులు తిరగడానికి వీలుగా, సమస్యలను గుర్తించడానికి వీలుగా భౌగోళిక తెలంగాణను కోరారు.అంతేకాకుండా దక్షిణ భారతదేశ గుర్తింపునకు వీలుగా హైదరాబాద్‌ను రెండవ రాజధానిగా చేయాలని అంబేద్కర్ చెప్పిన రాష్ట్రాల విభజనకు చెప్పిన అంశాలుకూడా చర్చల్లోకి తీసుకువచ్చారు. అంబేద్కర్ ఆ రోజు మైనార్టీల మీద మెజార్టీలు పెత్తనం చేస్తారని చెప్తూ చాలా కీలకమైన విషయాలను చెప్పారు.భారతదేశ విషయంలో సామాజిక నిర్మాణంఅనేదిహిందూ నాగరికత సంస్కృతుల ప్రత్యేక సృష్టి అయిన కులవ్యవస్థపై నిర్మితమై ఉంది. కులవ్యవస్థ స్వభావం గురించి ఎవరికీ వివరించాల్సిన అవసరం లేదు.దానిగురించి అందరికీ బాగాతెలుసు. అందువల్ల భాషాప్రాయుక్త రాష్ట్రాలపై కులవ్యవస్థ ఎటువంటి ప్రభావాన్ని కలుగచేయబోతోంది అనే అంశాన్ని చెప్పేందుకు నేరుగా ప్రయత్నించవచ్చు. అందువల్ల కులవ్యవస్థకు ఉన్న కొన్ని ప్రత్యేక లక్షణాలను గుర్తించి తీరాలి. కులాలు ఎలా పంపిణీ అయ్యాయి అంటే ప్రతి ప్రాంతంలోనూ ఒకప్రధాన కులం కొన్ని ఇతర చిన్న కులాలు ఉన్నాయి. జనాభా రీత్యా ప్రధాన కులంతో పోల్చినప్పుడు చిన్నవి కావడం వల్లనూ,గ్రామంలో ఉన్నభూమిలో ఎక్కువభాగం సొంతం చేసుకున్నటువంటి ప్రధానకులంపై ఆర్థికంగా ఆధారపడి ఉండడం వల్లనూ ఈచిన్నకులాలు ప్రధాన కులానికి లోబడి ఉండేవి.కేవలం అసమానతలే కులవ్యవస్థ ప్రత్యేకత కాదు. క్రమబద్ధంగా శ్రేణీకరింపబడిన అసమానతతో ఇది ప్రభావితమై ఉంది.అన్ని కులాలు ఒక దానికొకటి సమానంగా ఉండవు.అవి ఒకదానిపై మరొకటి ఉంటాయి.అదొక రకమైన ఆరోహణాక్రమపు ద్వేషం,అవరోహణా క్రమపు ఏవగింపు కలిగి ఉన్నాయి. ఒక ప్రత్యేక దేశానికి ఉండేటటువంటి ప్రత్యేకతలూ,అహం,అభిమానం అన్ని కులాలకి ఉన్నాయి. అందువల్ల కులాల సమూహాన్ని మేజర్, మైనర్ జాతులుగా పేర్కొనడం అసమంజసం కాదు.అంబేద్కర్ ఆలోచనల్లో ధనం ఉన్న మైనార్టీ కులాలు పేదలుగా, సమూహాలుగా దేశీయులుగా ఉన్నా మేజర్ కులాల మీదపెత్తనం చేస్తున్నాయని మనకి అర్థం అవుతుంది. త్రివర్ణాల ఆధిపత్యం గురించి డా॥ రామ మనోహర లోహియా ఇలా పేర్కొన్నారు.భారతదేశపు ఉన్నత కులాల వారందరూ కలిసిపోగల లక్షణాన్ని రుజువుచేసే ఒక విచిత్రం ఇటీవల ఈక్లబ్బులో జరిగింది. భారతదేశంలో వర్తక వాణిజ్యవర్గాల వారు ఎక్కువగా కోమటి కులస్థులు.వృత్తిపరంగా ఈవర్గంలో బ్రహ్మణులూ, కాయస్థులూ,బెంగాల్‌కు చెందిన బడ్డీ కులస్థులు కూడా చేరారు. యూరోపియన్లకు వీరిమధ్య గౌరవస్థానాలు లభిస్తుంటాయి. ఇటీవల ఒక కోమటి కులస్థుల వారు ఈ క్లబ్బు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. స్వతంత్రం రాకపూర్వం అయితే ఈయన ఈ క్లబ్బు సభ్యత్వం కోసం ఆరాటపడి ఉండేవాడుకాదు.ఆ రోజుల్లో వర్తకవాణిజ్య వర్గం అత్యధికంగా జాతీయ భావాలు కలిగిఉండేది. వృత్తిపరంగా ఈ వర్గంలో చేరినవారు మాత్రమే ఆంగ్లేయులకు అండగా ఉంటూ ఉండేవారు. ఆనష్టాన్నిప్పుడు పూరించుకోవాలని కోమట్లు తంటాలు పడుతున్నారు. ఈ దరఖాస్తుదారుడు తాను తాంతియా వంశం వాన్ని పేర్కొన్నాడు. క్లబ్బు కమిటీ సభ్యులు బహుశా దానికి అధ్యక్షుడుగా ఉండిన ఆంగ్లేయుడు శ్రీబ్లీజ్ కూడా ఆయన పేరును ఆమోదించలేదు.తాను బిర్లా తాతావంశాలనూ గురించి విని ఉన్నానుగాని, తాంతియా వంశం పేరే వినలేదని కూడా ఆ అధ్యక్షుడు అన్నాడు. ఈ మహాశయుని అన్నగారిని ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కొద్దిపాటి జాతీయ ప్రతిష్ట కలిగి ఉండిన కోమట్లందరూ ఇప్పుడు సంస్కృతిని కొనుగోలు చేసుకోవడానికి బయలుదేరారు.కొంతవరకు డబ్బు సంపాదనలో తలమునకలవడం వల్లనైతేనేమీ కొంతవరకు గాంధీజీ ప్రభావం వల్లనైతేనేమి ఇంతవరకూ దానిని పొందలేకపోయారు. భారతదేశ రాజకీయం,ఆచరణలో మతతత్వం,రాజకీయాలలో వీరపూజ, వ్యక్తి ఆరాధన ఏమాత్ర పనికిరావు. ఈ ధోరణి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, నియంతృత్వానికి దారితీస్తుంది. ఒక మనిషిని దేవునిగా పూజించడం మంచిదికాదు. వ్యక్తి పూజవినాశనానికి తోవ చూపుతుంది. దానిని మొగ్గ దశలోనే తుంచివేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటయే గొప్పది. అధికారం కోసమో, ఐశ్వర్యం కోసమో ముందుకు సాగకూడదు.అట్టిది పోరాట చరిత్రనే బలహీనపరుస్తుంది.26,జనవరి, 1950తేదీన మనంరాజకీయంగా సమానత్వం, సాంఘిక, ఆర్థిక జీవితంలో అసమానత్వం కలిగి ఉన్నాం.పరస్పర విరుద్ధమైన ఈ వ్యత్యాసాలు అత్యంత శ్రీఘ్రంగా తొలగించబడాలి.లేనియెడల అసమానత్వంతో కృంగిపోతున్న వర్గాలు, ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఈ రాజకీయ ప్రజాస్వామిక సౌధాన్ని విచ్ఛిన్నం చేయగలవు. స్వరాజ్యం అంటే ఏమిటి? ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట,నివాసం ఉండాలి. సమాజంలో ఇవన్నీ అందరికీ లభిస్తున్నాయా? లేనప్పుడు స్వరాజ్యం ఎక్కడుంది? (దళిత బహుజనులకు ఇప్పటికీ నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. భారతదేశంలో రాజకీయ ఆధిక్యత అంటే మతపరమైన ఆధిక్యత. హిందూ సాంప్రదాయ పునరుద్ధరణకే ఈ రాజకీయ స్వాతంత్ర్యం పనికివస్తుంది.భారతదేశానికి స్వరాజ్యం ఎంత అవసరమో అస్పృశ్యులకు మతం మార్పిడి అంతే అవసరం. స్వేచ్ఛా పిపాస ఒక్కటే ఈ రెండు ఉద్యమాలలోను అంతర్లీనమై ఉన్న ప్రేరణ. రాజ్యాంగ ఎంత మంచిది అయినప్పటికీ దానిని చేయవలసినవారు చెడ్డవారయితే కచ్చితంగా అది చెడ్డరాజ్యాంగం అయిపోతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలు చేయవలసిన వారు మంచివారయితే అది మంచి రాజ్యాంగంగా మారవచ్చు. మన పోరాటం ఐశ్వర్యంకోసమో, అధికారం కోసమో కాదు. ఈ పోరాటం స్వేచ్ఛ కోసం. ఇది మానవ వ్యక్తిత్వ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటం.ఆయారాష్ట్రాలలో ఇప్పటికీ దళితులు అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేయాలనే నమ్మకంతో ఉన్నారు.అందుకే సొంత పార్టీలలో నిలబడ్డా వారు ఓట్లు వేయడం లేదు. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బి.యస్.పిలో చేరినిన్నటి ఎలక్షన్‌లో నిలబడడమే కాక అభ్యర్థులను నిలబెట్టి తన శిష్యుల చేత రాత్రింబవళ్లు తిరిగి ప్రచారం చేశారు. దళిత ఉద్యోగులు, దళిత విద్యార్థులు నీలివస్త్రాలు ధరించి ఏనుగు గుర్తును ఎంతో అంకిత భావంతో అన్నాహారాలుకూడా మానేసి ఆకలి దప్పులతో తిరిగారు. నిజానికి బి.యస్.పికి వాళ్లు చేసిన శ్రమకి పదిసీట్లయినా రావాలి. ఒకసారి కొత్త ప్రభుత్వానికి భజంత్రీలుగా మారడం సమంజసం కాదు.నిజానికి రాబోయే కాలం తప్పకుండా బహుజనులదే. బహుజన రాజ్యాధికారం వీరికి రావాలంటే వీరు ఇప్పుడు రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. నిజానికి రాజ్యం మార్కెట్ చేతిలో ఉంది. దళిత బహుజన్ని వస్తువులు కొనేవారుగా మార్చేశారు. అందుకే వారు భూమి పంపకాన్ని కాంగ్రెస్ ప్రకటించిన ఈ ఆరు సూత్రాలలో పెట్టలేదు.దళిత, ఆదివాసీలకు స్థిరమైన ఆర్థికవనరుల రూపకల్పన చేయడం ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ రాజకీయ పాలకులకు ఇష్టం లేదు. భారతదేశంలోని సహజ వనరులు కార్పొరేట్‌కి తాకట్టుపెట్టి రాజకీయ నాయకులు కుబేరులవుతున్నారు. దళిత బహుజనులు మోసగించి రాజకీయ ప్రకటనకు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. నిజానికి అగ్రవర్ణ అగ్రకుల రాజకీయాధికారం వల్ల దళిత ఆదివాసీలకు ఎక్కువ ఒరిగిదేమీ లేదు. 2028లో వచ్చే ఎన్నికలకంతా డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలో ఒక తెలంగాణలోనే కాకుండా భారతదేశ వ్యాప్తంగా దళిత బహుజనులు రాజకీయాధికారానికి వచ్చే విప్లవ్త అయితే కనిపిస్తుంది. అయితే దీనికి సొంత మీడియా,సొంత పత్రికలు, సొంత మేనిఫెస్టోలు రూపొందించుకోవాలి. మోసపూరితమైన అగ్రకులాల, రాజకీయ నినాదాల మోజు నుంచి బయటపడాలి. అందుకే అంబేద్కర్ ఇలా అన్నారు. ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది.ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీన మైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం. ●

# కొత్త ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లు!

**కిరణ్ ఫిషర్**

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచింది. గతపదేళ్లుగా తెరాసా ప్రభుత్వం అధికారంలో కొనసాగింది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెరాసా ప్రభుత్వానికి చెక్ పెట్టిన ప్రజలు మరల కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. నూతన నాయకత్వంలో అభివృద్ధి కోరుకుంటున్నారు ప్రజలు. అయితే కొత్త ప్రభుత్వం చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీలు బాగా కలిసి వచ్చినట్టుంది.అసలు ఉచితాలు ఇవ్వటమే పెద్ద సమస్య అని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే చాలా పకడ్బందీగా డబ్బులు ఖర్చులు పెట్టాలి. దుబారా తగ్గించాలి. ముఖ్యంగా రైతుబంధు వంటి పథకం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు అంతా ఖర్చు అవుతుంది. సన్నచిన్నకారు రైతులు కేవలం పది శాతం ఉంటే మిగత తొంభై శాతం వరకు భూస్వాములు రాజకీయ నాయకుల దగ్గర భూమి కేంద్రీకృతమై ఉంది.కేవలం ఐదు ఎకరాలలోపు కట్ చేసి రైతుబంధు అమలు చేయాలి.అదే విధంగా ఆరు గ్యారెంటీల విషయంలో కూడా ఉచితంగా ఇచ్చేవి చాలా ఉన్నాయి. అందులోపేదవారిని గుర్తించి, వాళ్లకు మాత్రమే అందితే బాగుంటుంది. కౌలుదారు విషయంలో రైతుకు డబ్బులు ఇవ్వడం ఏవిధంగా ఇస్తారో తెలియదు. మన దేశంలో కౌలుదారుల చట్టం అసలు అమలే కాదు. మరీ వాళ్లని ఏవిధంగా ఆదుకుంటారో తెలియదు. ఆరు గ్యారెంటీలా మీద మళ్లీ ఒకసారి పునఃపరిశీలన చేయడం ఎంతైనా అవసరం ఉంది. రాష్ట్రంలో చాలా పెండింగ్ పనులు ఉన్నాయి. అయితే అందులో భాగంగా గత పదేళ్లుగా రేషన్ కార్డుల జారీలేదు. దానివల్ల చాలా కుటుంబాలు బాధలుపడ్డారు. వివిధ రకాల పనులకు రేషన్ తప్పనిసరిగా ఉంటుంది. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదేవిధంగా చాలా ఏళ్లుగా దక్షిణతెలంగాణలో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో నిలచిపోయాయి. అందులో నల్గొండలో ఉన్న ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు, దిండి ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులా పనులు పెండింగ్‌లోఉన్నాయి. వాటి మీద ప్రభుత్వం దృష్టి సారించాలి. కొత్త ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్ లోన్స్ విషయంలో కూడా 2018నుండి నేటివరకులోన్స్ ఇవ్వడం లేదు. చాలా సబ్బండ వృత్తులు ఉద్యోగాలు, ఉపాధి లేక ఖాళీగా ఉన్నవాళ్లు ఎంతో మంది ఉన్నారు. వాళ్లను దృష్టిలో ఉంచుకొని బిసి కార్పొరేషన్స్ లోన్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇల్లు లేని పేదవాళ్లకు ఇళ్లు కట్టుకునే వారికి ఐదు లక్షల మేర ఆర్థిక సహాయం అందించడంలో ముందు ఉండాలి. అసలు తెలంగాణలో రోజు అధికారులు చుట్టూ తిరిగే పది మందిలో తొమ్మిది మంది భూ సమస్యల తోటే ఉంటారు. ప్రతిసోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లలో చెప్పులు అరిగే దాకా తిరుగుతారు. కానీ సమస్యలు మాత్రం తిరవ్, ధరణీ విషయంలో ప్రభుత్వం ప్రక్షాళన చేయాలి. రూరల్ స్థాయి విషయంలో కాస్తూ కాలం పట్టకాలం వంటివి డిజిటల్ సర్వే చేయించి యేళ్ల తరబడి ఉన్న సమస్యలకు చెక్‌పెట్టాలి. కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు తగ్గుముఖం పడతాయి.కాబట్టి ప్రధాన సమస్యలలో భూ సమస్యలు ఒకటి.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్య,వైద్యం సౌకర్యాలలో ముందు ఉండాలి. ఇప్పటికే గత పదేళ్లుగా తెరాసా ప్రభుత్వం మెడికల్ కాలేజీవిషయంలో చాలా నెలకొల్పింది.వీటిని మరిన్ని జిల్లాలకు పెంచి, వైద్యం సామాన్యుడికి అందు బాటులో ఉండేవిధంగా నూతన నాయకత్వం చొరవ తీసుకోవాలి. ప్రభుత్వ హాస్పిటల్‌లలో చాలా సౌకర్యాలు లేవు. స్టాఫ్‌లు లేక ఇబ్బందుల పట్ల చాలా ప్రభుత్వ హాస్పిటల్‌లు నడుస్తున్నాయి.వాటినిమరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల విషయంలో కూడా పౌష్టిక ఆహారం, పెరుగుదల రేటు, ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా ఉండేటట్టు ప్రభుత్వం పాఠశాలలు ఆధునీకరించాలి. ఢిల్లీస్థాయిలో ఉన్న విధానం రావాలి. ●

# సాంకేతిక విప్లవంతో సామాజిక విలువలు మృగ్యం!

**మేకిరి దామోదర్**

ఆధునిక టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఎంతో పురోగతిని సాధించినప్పటికీ, అవి చేసే లాభాలతో పాటు నష్టాలు భరించాల్సి వస్తుంది. టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. సక్రమంగా వినియోగిస్తే పురోభివృద్ధికి తోడ్పతుంది. కానీ దాన్ని పరిస్థితి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నేడు ఈ టెక్నాలజీ తెచ్చిన సౌకర్యం మూలంతో అరచేతిలో ఆన్రాయిడ్ ఫోను ఉంది.అంతర్జాలం డేటా చౌకగా అందుబాటులోకి వచ్చింది. దీనితో సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతూ మానవులు వాళ్ల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. ఈ సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్లుగా మెసేజులు వచ్చినవి వచ్చినట్లుగా వాటిలో నిజానిజాలు మంచేదో, చెడేదో రూఢీ చేసుకోకుండానే ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తున్నారా.. అయితే ఇకపై ఇలా చేసేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే, ఎందుకంటే నకిలీ వార్తలు అర్ధసత్యాలు, అసత్యాల మెసేజులు వ్యాప్తి చేసినవారిపై పోలీసులు కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ పరిణామాలపై నేరం నిరూపితమైతే మూడేళ్ల శిక్షపడేందుకు ఆస్కారం కూడా ఉంది.ప్రస్తుతం ప్రజలకు నిత్య జీవితంలో సామాజిక మాధ్యమాలతో విడదీయరాని బంధం ఏర్పడింది.అదే అదనుగా వీటి ద్వారా కొందరు వాస్తవాలకంటే! వదంతులను అర్ధసత్యాలను, అసత్యాలను ఎక్కువగా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాటి కారణంగా ఇబ్బందులు ఉండటంతో వీటిని కట్టడి చేసేందుకు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)నివేదిక ప్రకారం.. గత ఏడాది నకిలీ అర్థ, అసత్య వార్తలు సమాచార వ్యాప్తికై అత్యధిక కేసులను తెలంగాణలో నమోదు అయినాయి.గత ఏడాది ఈనకిలీ వార్తల ప్రచారానికి సంబంధించి రాష్ట్రంలో 264 కేసులు, రెండవ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 147 కేసులు నమోదు అయ్యాయి. దేశంలో మొత్తం మీద ఈ తరహా కేసులు 858 నమోదు కాగా, ఇందులో నాలుగోవంతు ఒక్క మన తెలంగాణ రాష్ట్రంలోనే కావడం గమనార్హం. ఇలాంటి వదంతులు ప్రచారం చేస్తే అవి తట్టుకోలేని అనేకమంది మానసిక వేదనకు గురైన సంఘటనలను చూసినం. ఇలా అమానవీయంగా వదంతుల ప్రచారం చేయడం క్షమించరాని నేరమని గ్రహించండి. ఇదిలా ఉంటే.. డీప్ ఫేక్ పరిజ్ఞానం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నట్లు వీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు ఈ మధ్య అనేక సంఘటనలు చూస్తున్నాం. సాంకేతిక విప్లవం సామాజిక మాధ్యమాలను సైతం మార్చే



స్థాయికి సామాజిక మాధ్యమాలు చేరుకున్నాయంటే అతిశయోక్తి కాదు. దీనికి డీప్ ఫేక్ వంటి పరిజ్ఞానం తోడవడంతో ఏ విషయాన్ని అయినా సరే తమకు కావలసిన విధంగా మార్పులు చేసి సామాజిక మాధ్యమాల్లో గుప్పించడం పరిపాటిగా మారింది. ఇటీవల ఓ హీరోయిన్‌కు సంబంధించిదంటూ సృష్టించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం మనకు తెలిసిందే. అనని విషయాన్ని అన్నట్టుగా, చిత్రీకరిస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖనయంగా మతాలు, వర్గాలు మధ్యవైరం సృష్టించేందుకు కొందరు పనిగట్టుకొని వదంతులను, అర్ధ సత్యాలను, అసత్యాలను సృష్టిస్తూ ఉంటారు. కొన్ని రాజకీయ పార్టీలు కూడా సామాజిక మాధ్యమాలను ప్రత్యర్థులపై దుష్ప్రచారాన్ని ఆయుధాలుగా మలుచుకుంటున్నాయి. వదంతులు, అర్ధసత్యాలు, అసత్యాలను వ్యాప్తి చేయడం భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ)సెక్షన్ 505 ప్రకారం నేరం. దీనికి ఐటీ చట్టం జోడించి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇందులో నేరం నిరూపితమైతే మూడేళ్ల వరకు శిక్షపడుతుంది. తెలంగాణలోని కొన్ని దృష్టాంతాలను పరిశీలిస్తే ఓ మహిళ రాజకీయ నేతలకు విదేశాల్లో ఖరీదైన ఇల్లు ఉన్నాయంటూ తమ యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేసినందుకు హైదరాబాద్, హుజూరాబాద్‌లకు చెందిన ఇద్దరు విలేకరులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ కలెక్టర్‌కు కరోనా వచ్చిందని వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై నిర్మల్ పోలీసులుకేసు నమోదు చేశారు. ఒకప్పుడు ఇలాంటి వదంతులు వ్యాప్తి చేసిన చాలామంది చూసి చూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాంతో తప్పుడు వార్తలను,అర్థసత్యాలను, అసత్యాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే ముందు అప్రమత్తంగా వ్యవహరించాల్సి అవసరం ఉంది.వార్తలు సృష్టించడమే కాదు వాటిని ప్రచారం చేసిన పోలీసులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని నేడు సామాజిక మాధ్యమాలను విరివిగాచూస్తున్న విలువైన కాలాన్ని వృధాచేస్తున్న ప్రతి ఒక్కరు ఈ వాస్తవాన్ని గ్రహించాలి. చేతిలో సెల్ఫోన్ చౌకగా (డాటా) సౌకర్యం వచ్చిన ప్పటి నుండి వయసు తారతమ్యాలు లేకుండా రాత్రిపగలనకుండా పోర్న్ వీడియోలు చూస్తూ అనేక అఘాయిత్యాలకు అత్యాచారాలను పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఎంతో విజ్ఞానాన్ని సంపాదించాల్సిన యువత, విలువైన కాలాన్ని వృధాచేస్తూ సమాజంలో నైతిక విలువలకు,దుర్ఘటనలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు.యూనివర్సిటీల్లో, కాలేజీల్లో యువత చదువులు పక్కన పెట్టి డ్రగ్స్‌రహితంగా తెలంగాణ ఏర్పాటుకు పూనుకోవడం అభినందనీయం.అలాగే పోర్న్‌వీడియాల నిషేధిస్తూ,విలువలతో కూడిన సమాజం ఏర్పాటుకు అసత్యప్రచారాలుసామా జిక మాధ్యమాలలో కట్టడి చేస్తూ నైతికవిలువలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మనిషి అనైతిక ప్రవర్తన, అసత్య ప్రచారం మారణాయుధాలకంటే ప్రమాదకరమని భావించి నేరాలకు గురికాకుండా ఆధునిక టెక్నాలజీని జ్ఞాన విస్మృతికి ఉపయోగించాలి. ●

# ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం



## వారణాసిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**వారణాసి,డిసెంబరు 18:** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా తన నియోజకవర్గం వారణాసిలో ఉన్నారు. దీనిలో భాగంగా సోమవారం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమైన స్వర్‌వేద్ మహామందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేసారి 20వేల మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఇక్కడ గడిపే ప్రతిక్షణం అద్భుతంగా ఉంటుంది.

కాశీ నాకెప్పుడూ సొంతింటికొచ్చిన అనుభూతినిస్తుంది. సాధువుల మార్గదర్శకత్వంలో నూతన నిర్మాణాలు, అభివృద్ధి విషయంలో కాశీ ప్రజలు సరికొత్త రికార్డులు సృష్టించారు. అందుకు ఈ మహామందిరం ఓ నిదర్శనం' అని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే వారణాసినుంచి ఢిల్లీ మధ్య నడిచే రెండో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. ఉత్తర రైల్వే వర్గాల కథనం ప్రకారం ఆ రైలు కాషాయ రంగులో ఉండనుంది. డిసెంబరు 10 నుంచి ఈ రైలు సేవలు అందించనుంది. ఇక ఆదివారం సాయంత్రం నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం రెండో ఎడిషన్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిలో భాగంగా డిసెంబరు 17-30 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందుకోసం తమిళనాడు నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని కృత్రిమ మేధ సాయంతో అనువదించారు. 'తమిళనాడు నుంచి వచ్చిన వారంతా ఇయర్ ఫోన్స్ ధరించాలని కోరుతున్నాను. ఈ సాంకేతికత నా హిందీ ప్రసంగాన్ని తమిళంలో అనువదిస్తుంది. ఇది నాకు తొలి అనుభవం' అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువకావడానికి ఈ సాంకేతికత ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాశీ తమిళ సంగమం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుంచి కన్యాకుమారి మధ్య రాకకపోకలు సాగిస్తుంది.

# బైడెన్ కాన్వాయ్‌ని ఢీకొన్న కారు

**విల్మింగ్టన్, డిసెంబరు 18:** అగ్రరాజ్యం అమెరికాలో భద్రతా వైఫల్య ఘటన కలకలం రేపింది. అధ్యక్షుడు జో బైడెన్ కాన్వాయ్‌లోని వాహనాన్ని ఓ ప్రైవేట్ కారు ఢీకొంది. శ్వేతసౌధం తెలిపిన వివరాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ ఆదివారం రాత్రి డెలావర్‌లోని తమ పార్టీ ప్రచార కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిన్నర్ ముగించుకుని బైడెన్ దంపతులు ఆఫీసు బయట ఉన్న కాన్వాయ్ వద్దకు వస్తుండగా, ఓ కారు వేగంగా దూసుకొచ్చి యుఎస్ సీక్రెట్ సర్వీస్ వాహనాన్ని ఢీకొంది. అనంతరం మరో వాహనంపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో జిల్ బైడెన్ అధ్యక్ష వాహనంలో కూర్చుని ఉండగా, జో బైడెన్ వాహనానికి సమీపంలోనే ఉన్నారు. బైడెన్‌కు కేవలం 130 అడుగుల దూరంలో ఈ ఘటన జరిగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది బైడెన్‌ను వేగంగా అధ్యక్ష వాహనంలోకి తీసుకెళ్లారు. మరోవైపు ఘటనకు పాల్పడిన వాహనాన్ని సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చుట్టుముట్టి సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన నేపథ్యంలో బైడెన్ దంపతులను వెంటనే వైట్‌హౌస్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు, ప్రథమ మహిళ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

# న్యూఇయర్ వేడుకల్లో భారీగా డ్రగ్స్?

## రాచకొండ పోలీసులకు పట్టుబడ్డ రాజస్థాన్ స్మగ్లర్లు



రాజస్థాన్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రాజస్తాన్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఓపియంతో పాటు పాపి స్ట్రాను రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 58 లక్షల రూపాయల విలువైన మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ కొత్వాల్ గొట్టె సుధీర్ బాబు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్(31) కొంతకాలంగా శివార్లలోని కొంపల్లిలో వుంటూ చిన్నపాటి పనులు చేస్తున్నాడు. ఇతను గతంలో నేరేడ్‌మెట్‌లో ఓపియం స్మగ్లింగ్ కేసులో అరెస్టయ్యాడు. ఒకసారి జైలుకు వెళ్లినప్పటికీ ఇతను తన తీరును మార్చుకోకుండా మళ్లీ డ్రగ్స్ దందాను సాగించాలని భావించాడు. ఇందుకోసం ఏఎస్ రావు నగర్‌లో వుంటున్న రాజస్థాన్ వాసి మదన్‌లాల్ బిష్ణోయ్ (36)తో మంతనాలు జరిపాడు. నూతన సంవత్సరం దగ్గర పడుతుండడంతో జంట నగరాలలో డ్రగ్స్‌కు మంచి డిమాండ్ వున్న విషయాన్ని శశిపాల్ బిష్ణోయ్ తెలుసుకుని రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో తనకు తెలిసిన డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు మూడున్నర కిలోల ఓపియంతో పాటు 45 గ్రాముల పాపిస్ట్రాను కొనుగోలు చేశాడు. ఈ మాదకద్రవ్యాలను రాజస్తాన్ నుంచి బస్సులో హైదరాబాద్‌కు తరలించాడు, ట్రావెల్ బ్యాగ్‌లో దీనిని దాచి వుంచి నగరానికి తరలించిన తరువాత తన మిత్రుడు మదన్‌లాల్ బిష్ణోయ్‌తో కలిసి ఈ సరుకును తమకు నమ్మకంగా వుండే వారికి అధిక ధరకు అమ్మేందుకు యత్నించాడు.

దీనిపై పక్కా సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటి పోలీసులు సోమవారం ఉదయం ఏఎస్‌రావు నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళుతున్న శశిపాల్ బిష్ణోయ్, మదన్‌లాల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ ఓపియం, పాపిస్ట్రా నూతన సంవత్సర వేడుకల్లో అమ్మేందుకు వీరు తెచ్చినట్లు తేలింది.

పట్టుబడ్డ నిందితులవద్ద రెండు సెల్‌ఫోన్లు వుండగా వాటిని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నేరేడ్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా రాజస్థాన్ స్మగ్లర్లను అరెస్టు చేసి భారీగా ఓపియం సహా పాపిస్ట్రాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటి పోలీసులను కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్‌ఓటి డిసిపి సుధీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# క్వీన్స్‌లాండ్‌లో భారీ వరదలు

## విమానాశ్రయంలోకి వర్షం నీరు

**కాన్‌బెర్రా, డిసెంబరు 18:** ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్‌లాండ్‌లో జాస్పర్ తుఫాన్ కారణంగా రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. 1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్‌లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. తుఫాన్ మొదలైన నాటి నుంచి 20 చోట్ల మీటరుకుపైగా వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశం ఈ స్థాయిలో వర్షపాతం చవిచూడడం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు. ఫలితంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకొన్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది.

దీంతో అక్కడ భారీ వరదలు విరుచుకుపడ్డాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లారు. మరికొందరు అక్కడే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని రక్షించారు. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న పుజాల్‌పుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.



# తమిళనాడులో భారీ వర్షాలు

## జనజీవనం అస్తవ్యస్తం

**చెన్నై, డిసెంబరు 18:** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. ఫలితంగా ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దాంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వానలతో దక్షిణ తమిళనాడుకుచెందిన తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆయా జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాలు నిలిచిపోయాయి. విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా పాపనాశం, పెరుంజని, పెచుపారై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వరదచేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు నీట మునిగాయి. సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను స్టాలిన్ ఆదేశించారు. ప్రస్తుతం భారీస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బలగాలను మోహరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఈనెల ప్రారంభంలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో తమిళనాడు ఉక్కిరిబిక్కిరైంది. దాని నుంచి కోలుకుంటున్న సమయంలో మళ్లీ భారీ వర్షాలు తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళ్లు రద్దయ్యాయి.

# జ్ఞానవాపి కేసులో కీలక మలుపు

## వారణాసి కోర్టుకు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించిన ఎఎస్ఐ

**వారణాసి, డిసెంబర్ 18:** జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే నివేదికను భారత పురావస్తు శాఖ సోమవారం వారణాసిజిల్లా కోర్టుకు సమర్పించింది. సీల్డ్ కవర్‌లో ఈ నివేదికను ఆర్కియాలజికల్ సర్వే స్టాండింగ్ కౌన్సిల్ అమిత్ శ్రీవాత్సవ అందజేశారు. వారణాసి జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ సర్వే నివేదికను సమర్పించేందుకు కోర్టు గత వారంలో ఎఎస్ఐకి వారం రోజులపాటు గడువు పొడిగించింది. కోర్టుకు సోమవారం నాడు సర్వే నివేదికను అందజేసినట్లు హిందూ వర్గం తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రసిద్ధ కాశీవిశ్వనాథ్ ఆలయానికి ఆనుకుని ఉన్న జానవాపి మసీదును 17వ శతాబ్దంలో నిర్మించడానికి ముందు అక్కడ హిందూ ఆలయం ఉండేదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది. శాస్త్రీయ సర్వేకు వారణాసి జిల్లా కోర్టు అనుమతించడం, జిల్లా కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో, హైకోర్టు తీర్పును జ్ఞానవాపి కమిటీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో శాస్త్రీయ సర్వే ప్రారంభానికి ఆటంకాలు తొలగిపోయాయి.

# మరో వందే భారత్ రైలు

# ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ మరో వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు వారణాసి -ఢిల్లీ మధ్య సర్వీసులందించనుంది.ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గం వారణాసిలో సోమవారం ఆయన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారణాసి నుంచి ఢిల్లీకి మరో కొత్త వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అధునాతన చేర్లతో తీర్చిదిద్దిన ఈ రైలుకు పచ్చజెండా ఊపారు. అలాగే, పలు గూడ్స్ రైళ్లను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యతో పాటు పలువురు పాల్గొన్నారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందేభారత్ రైలు నడుస్తుండగా.. ఇది రెండోది. ఈ రైలులో వైఫై సేవలతోపాటు టాయిలెట్లు, డిఫ్యూజ్డ్ ఎల్ఐడి లైటింగ్, ప్రతి సీటువద్ద ఛార్జింగ్ పాయింట్లు, టచ్ బెస్డ్ రీడింగ్ లైట్లు వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసులందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 34 రైళ్లు ఉండగా.. తాజాగా ప్రారంభించిన రైలుతో మొత్తం వందే ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య 35కి చేరింది.

ఈ రైలు మంగళవారం మినహా ఆరు రోజుల్లో 6 గంటలకు వారణాసిలో బయల్దేరి రాత్రి 11.05 గంటలకు తిరిగి వారణాసి చేరుకుంటుంది. అలాగే, దేశంలో తొలిసారి 2019 ఫిబ్రవరిలో మొదలైన వందే భారత్ రైలు గురువారం మినహా ఢిల్లీలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు వారణాసి చేరుకుంటుంది. తర్వాత మధ్యాహ్నం3గం.కు బయల్దేరి రాత్రి 11 గంటలకు తిరిగి చేరుకుంది.



# అర్ధరాత్రి ఒంటి గంట వరకూ న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి

**కర్ణాటక, డిసెంబరు 18:** కొత్త యేడాది అంటే ఐటి సిటీలో ఉత్సవ వాతావరణం నెలకొంటుంది. డిసెంబరు ఆఖరి రోజు సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారే వరకూ రోడ్లు, కూడళ్లలో నగరవాసులు మజాచేస్తారు. ఈనేపథ్యంలో రాబోయే నూతన సంవత్సర సంబురాలపై బిబిఎంపి, పోలీస్ శాఖ మార్గదర్శకాలను విడుదల చేశాయి. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటలోగా న్యూ ఇయర్ వేడుకలను ముగించాలి. బెంగళూరు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, ఇందిరా నగర్‌లో న్యూ ఇయర్ సంబురాలకు అనుమతి ఉంది. ఆ రోజు రాత్రి 10 గంటల అనంతరం 31వ తేదీ రాత్రి నగరంలోని ప్రముఖ ఫ్లై ఓవర్లు బంద్. ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో 200కుపైగా సిసిటివి అమర్చడంతో ఎలంటి అసాంఘిక ఘటనలు జరగకుండా నియంత్రణ. రాత్రి 8 గంటల నుంచి ఈ రోడ్లలో వాహన సంచారం నిషేధం. సంబురాలకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ. మహిళల భద్రత కోసం భారీగా మహిళా పోలీసుల మోహరింపు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత బార్, పబ్‌లను మూసివేయాలి. సామూహిక న్యూ ఇయర్ విందు వినోదాలకు అనుమతి తప్పనిసరి. లౌడ్ స్పీకర్లు, టపాసులు కాల్చడంపై ఆంక్షలు. రాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు, సిటీ బస్సులు తిరుగుతాయి.

# క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు

## 16 మంది మృతి

**మెక్సికో, డిసెంబరు 18:** క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెక్సికోలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సాల్వటియెర్రా నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి సాల్వటియెర్రా నగరంలో ఓ ప్రాంతంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు.

వేడుకలు ముగిసిన తర్వాత అక్కణ్నుంచి వెళ్లిపోతున్న వారిపై ఆరుగురు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 16 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువమంది యువతీయువకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తులను నిర్వాహకులు వేడుకకు ఆహ్వానించలేదని, వారి గుర్తింపును ప్రశ్నించడంతో కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# హిందువులు హలాల్ మాంసం తినొద్దు

## కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, డిసెంబరు 18:** హిందువులు హలాల్ మాంసం తినడం మానేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారాయి. బిహార్‌లోని తన సొంత పార్లమెంటు నియోజకవర్గమైన బెగుసరాయ్‌లో పర్యటించిన గిరిరాజ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆహారపు అలవాట్లపైనా కేంద్రమంత్రి స్పందించారు. తాను ముస్లింలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ముస్లింలు.. వారి మతాచారాల ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని మాత్రమే తింటారని పేర్కొన్నారు. అలాంటి వారిని తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మంలో ఎప్పటి నుంచో జంతుబలి ఉందని గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. మత ఆచారం ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని తినే ముస్లింలను తాను గౌరవిస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే హిందువులు వెంటనే హలాల్ మాంసాన్ని తినడం ఆపేయాలని హితవు పలికారు. హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే తినాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ కోరారు.

ఒక్క వేటుతో జంతువును చంపేసి దాని నుంచి వచ్చిన మాంసాన్ని జట్కా మాంసం అన్నారు. హిందువులు తమ ఆహార ఆచారాలకు కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా హలాల్ మాంసాన్ని తినం అని ప్రతిజ్ఞ చేయాలని తన మద్దతుదారులను గిరిరాజ్ సింగ్ కోరారు. హిందువులు హలాల్ మాంసాన్ని తిని తమను తాము భ్రష్టు పట్టించుకోకూడదంటూ కేంద్రమంత్రి హితవు పలికారు. ఎల్లప్పుడు జట్కా మాంసం తినేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కేవలం జట్కా మాంసాన్ని అమ్మేందుకు రిటైల్ ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసే కొత్త వ్యాపార మార్గాల వైపు మళ్లాలని వ్యాపారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ విషయంపై కొన్ని వారాల క్రితమే బిహార్ సిఎం నితీష్‌కుమార్‌కు కూడా గిరిరాజ్ సింగ్ లేఖ రాశారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ లాగా హలాల్ అని లేబుల్ చేసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. హిందువులు ఖాళీ సమయాల్లో సాయంత్రం పూట దేవాలయాన్ని సందర్శించాలని స్థానికులకు సూచించారు.

ఇక పార్లమెంట్‌లో భద్రతా వైఫలం కుట్ర వెనుక ఉన్నదెవరో త్వరలో బయటపడుతుందని గిరిరాజ్ సింగ్ తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడి.. రైతుల ఉద్యమం లాంటిదేనని పేర్కొన్నారు. ఇందులోకూడా టూల్‌కిట్ గ్యాంగ్ హస్తం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై విచారణ జరుగుతోందని.. ఘటనకు కారణమైన వాళ్లు ఎవరో త్వరలో తేలుతుందని పేర్కొన్నారు.

రైతుల ఉద్యమ సమయంలో టూల్‌కిట్ గ్యాంగ్ ఎలా బయటపడిందో అలాగే పార్లమెంట్ ఘటన వెనుక ఉన్నదెవరో త్వరలో తెలుస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సిఎంకు మరోసారి ఇడి నోటీసులు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణ కోసం ఈ నెల 21న తమ ముందు హాజరుకావాలని ఇడి తన నోటీసులలో పేర్కొన్నది.

కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ ఈ కేసులో అరెస్టయ్యారు. సిఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే ఈ కేసులో ఒకసారి విచారించగా ఇప్పుడు మరోసారి నోటీసులు పంపింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# భక్తులతో బారులుతీరిన షష్ఠి తిరునాళ్ళు







అత్తిలి – డిసెంబర్ 18( ప్రభాత వార్త ): అత్తిలి లో వల్లి దేవసేనాసమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి తిరునాళ్ళ సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసారు. తణుకు సిఐ సీహెచ్ ఆంజనేయులు,ఎస్.ఐ రాంబాబు ఆధ్వర్యంలో సాధారణ , ప్రత్యేక పోలీసులు క్యూ లు నిర్వహణలోనూ , శాంతి భద్రతలు పర్యవేక్షించటంలో సహకరించారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులకోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద అన్న సమారాధన జరిపారు. షష్ఠి పందిరిలో ఉదయం నుండి సాయంకాలం వరకు కోలాట భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు మంత్రి నాగేశ్వరరావు ను సత్కరించి , స్వామి వారి ఫోటోను బహుకరించారు. భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని అందించారు. కోలాట భజనను తిలకించారు. షష్ఠి తిరునాళ్ల సందర్భంగా అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఆచంట శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్వామి వారిని దర్శించుకున్నారు.

**మానవతా చే పాలు , మంచినీరు పంపిణి**

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి సందర్భం గా అత్తిలి మానవత యూనిట్ చే షష్ఠి పందిరి లో దేవాలయ ప్రధాన గేటు ప్రక్కన కొరిపల్లి విజయకుమార్ ఇంటి ముందు స్టాల్ లో వృద్దులకు,చంటి పిల్లలకు పాలు భక్తులందరికీ మంచినీరు ఉదయం నుండి సాయంత్రం వరకూ అందించే సేవా కార్యక్రమం నిర్వహించారు.అత్తిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బోడపాటి సూర్యచంద్రరావు సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పేద ప్రజల వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సంజీవిని వంటిది : కలెక్టర్ వెంకటేష్

## -జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు




ప్రభాతవార్త–ఏలూరు : డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయ పరిమితి రూ.25 లక్షలకు పెంచి మరింత మెరుగైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఏలూరు కలెక్టరేట్ లోని విసి హాలు నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జెడ్పి సిఇఓ కెఎస్ఎస్.సుబ్బారావు, డిఎంహెచ్ ఓ డా. షర్మిష్ట, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ ఐ.రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడంపై ప్రచురించిన అవగాహన కరపత్రాలను, ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ఆవిష్కరించారు. పలువురు లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీ కింది ఉచితంగా వైద్యం పొందడం, ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలపై ఎఎన్ఎం, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ సేవలు పొందే విధానం పై రూపొందించిన ప్రత్యేక యాప్ తో పాటు కుటుంబంలో కనీసం ఒక వ్యక్తి దిశ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డును అందించడం జరుగుతుందన్నారు. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లా జనాభాలో 90 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. సుమారు 3,257 చికిత్సలను, 2285 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పొందే సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ఎటువంటి ఆంధోళన చెందకుండా డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ భరోసా కల్పిస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు ఎదురైనా వాటిని అధికమించేందుకు వారిలో ధైర్యాన్ని, భరోసాను, ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి కల్పిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కింది ఉచిత అడ్మిషన్, డాక్టరు సంప్రదింపులు, నర్సింగ్ సేవలు, అవసరమైన ఆధునిక వైద్య పరీక్షలు, అవసరమైన ఉచితంగా మందులు అందిచడమై కాకుండా ఆపరేషన్లు, శస్త్రచికిత్సలకు ఇంప్లాంట్లు, డిశ్చార్జి సమయంలో ఉచిత మందులు, తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పొంది డిశ్చార్జి అయిన పిదప విశ్రాంతి సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందకు ఆరోగ్యశ్రీ ఆసర పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# 'ఆయన'కు చెప్పలేదట

- అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న అధికార పార్టీ నేత
- ప్రభుత్వ ప్రతిష్టను పెంచే పోలవరంలో ఇదీ పరిస్థితి
- నాలుగున్నరేళ్లలో చేపట్టిన పనులు కేవలం రూ.14లక్షలే!
- కలెక్టర్ వద్దనే మగ్గిపోతోన్న రూ.60లక్షల అభివృద్ధి నిధులు
- మౌనం దాల్చిన ఎమ్మెల్యే.. చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు..!
- ఇంకేం చేయలేమంటున్న మండల అధికార నాయకులు!

పోలవరం డిసెంబర్ 18( ప్రభాత వార్త ): అధికారం.. వాళ్లదే.. అభివృద్ధిని అడ్డుకునేది వాళ్లే.. ఇదేం చోద్యం అనుకునేరూ... అవును.. ఇది నిజం.. ఏ అధికారిక హోదా లేకపోయినా సరే.. కేవలం పార్టీ పదవిని అడ్డుపెట్టుకుని.. అభివృద్ధి పనులు జరగకుండా ఆధిపత్యం కోసం ఓ నేత అడ్డుకుంటున్నారని అటు ప్రజలు, ఇటు అధికారిక వర్గం వాపోతున్నారు. ఇదంతా పోలవరంలో చోటు చేసుకుంటుంది.. కాస్త విషయాన్ని పరిశీలిస్తే.. అధికార పార్టీ మండల స్థాయి నాయకుడు ఒకరు.. ఇందులో ప్రధాన పాత్ర.. గత నాలుగున్నరేళ్లుగా పోలవరం మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు పెద్దగా జరిగిన దాఖలాలు లేవనే చెప్పాలి. పోలవరంలో మూడు గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఒక్కో సచివాలయానికి ఆయా పరిధిలో ప్రజా సమస్యలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.20లక్షల చొప్పున గత ఏడాది విడుదల చేసి.. కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. అదంతా అందరికీ తెలిసిందే.. దీనిని బట్టి పోలవరం మండల కేంద్రానికి మూడు సచివాలయాలకు కలిపి రూ.60లక్షల నిధులు ఉన్నాయి. ఇటీవల మూడు సిమెంటు రోడ్లు, ఇతర పనులకు గాను సుమారు రూ.14 లక్షల వరకు మాత్రమే ఖర్చు అయ్యాయి. కాగా మిగిలిన నిధులతో పోలవరంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటు కలెక్టర్, ఇటు ఎమ్మెల్యే, , సర్పంచ్ తీర్మానించి.. పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇదంతా తెలుసుకున్న అధికార పార్టీ మండల నేత.. తూచ్.. నేనొప్పుకోను.. నాకు చెప్పకుండా పనులు ఎలా చేస్తారు?? అంటూ తనదైన శైలిలో బెదిరింపులకు దిగడమే కాదు.. ఏకంగా ప్రారంభం కానున్న పనులను అడ్డంగా అడ్డుకున్నారు. గతంలో చేసిన రూ.14లక్షల పనుల తాలూకా నిధులను కూడా విడుదల కాకుండా చక్రం తిప్పేశాడు. దీంతో మళ్లీ సదరు పెద్ద మనిషిని బుజ్జగించి.. సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయితీ బోర్డు సమావేశం పనులకు టెండర్లు పిలిచారు.. తీరా చూస్తే.. కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. ఇప్పుడు క్రిస్మస్, తర్వాత పండుగ నెల.. ఆ తర్వాత ఎన్నికల కోడ్ వచ్చేలా ఉంది.. పనులు చేపట్టి పూర్తి చేశాక.. నిధులు రావు.. అంటూ పక్కకు తప్పుకుంటున్నారు.. ఇక చేసేదేమీ లేక.. అధికార యంత్రాంగం ముక్కున వేలేసుకుని మిన్నకుండిపోయింది. మరంతేగా.. పనులు చేసే సమయంలో ఆ పెద్ద మనిషి అడ్డుకోవడం.. తర్వాత పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పోలవరం అభివృద్ధి అడ్డంగా ఆగిపోయింది. సీఎం గారు మా గ్రామాన్ని అభివృద్ధి చెయ్యండి సార్......

పోలవరం అంటే గుర్తుకు వచ్చేది జాతీయ ప్రాజెక్టు.. రైతుల కోటి ఆశలు.. ప్రభుత్వ ప్రతిష్ట.. అలాంటి పోలవరంలో అభివృద్ధి అనేది గడిచిన ఐదేళ్లలో ఏం జరగలేదంటే.. ఆధిపత్య పోరు అధికార పార్టీలో ఏ రేంజ్‌లో ఉందో ఇట్టే అర్థం అవుతుంది. గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్ నిధులు విడుదల చేసినా.. అవి కలెక్టర్ దగ్గరే మురిగిపోయే దుస్థితి. దీనిపై కాస్త కఠినంగా వ్యవహరించి అయినా.. పరిస్థితిని గాడిలో పెట్టాల్సిన ఎమ్మెల్యే కూడా మౌనం దాల్చడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచే పోలవరం ప్రాజెక్టుకు నిలయమైన పోలవరంలో ఎలాంటి అభివృద్ధి లేదంటే.. ప్రజల్లో అధికార పార్టీపై వ్యతిరేకత తప్పదనే సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్కడ్కైనా సరే సాధారణంగా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని తెలుసు కానీ.. ఇలా అధికార పార్టీ నేతలే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఆధిపత్య పోరుతో అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. కేవలం ఒక్క వ్యక్తి వలన మొత్తం గ్రామస్తులకు జరిగే మేలు ఆగిపోవడం.. దీనిపై ఎమ్మెల్యే గానీ, ఇతర ప్రభుత్వ పెద్దలు గానీ దృష్టి సారించకపోవడం బాధాకరమని అంటున్నారు. ఈ విషయంపై పోలవరం పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా సచివాలయం ఒకటికి సంబంధించి ప్రపోజల్ పంపించామని, రెండో పంచాయతీకి సంబంధించి ఇంతవరకు ఎవరు తీర్మానాలు తీసుకోలేదు అన్నారు. వస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఈవో కొండలరావు తెలిపారు.




# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విశ్రాంత పీడీ నరసింహరాజుకు పతకాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో జంగారెడ్డిగూడెంకు చెందిన విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ముదునూరి నరసింహరాజు నాలుగు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కులో నరసింహరాజుకు అభినందన కార్యక్రమం నిర్వహించార. పలువురు వక్తలు మాట్లాడుతూ నరసింహరాజు క్రీడాకారులకు, యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బోడా సత్యనారాయణ, డాక్టర్ సత్తి తాతారెడ్డి, వాసా సత్యనారాయణ, గుబ్బల వెంకటసత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 758 క్వింటాళ్ళ విత్తనాలు



**నిడమర్రు, డిసెంబరు 18, ప్రభాతవార్త :** నిడమర్రు మండలానికి 758 క్వింటాళ్ళ ఎంటీయు–1121 రకం వరి విత్తనాలు వచ్చాయని మండల వ్యవసాయాధికారిణి గీతాదేవి తెలిపారు. సోమవారం మండలంలోని అడవికొలను సొసైటీ వద్ద రైతులకు 80 శాతం సబ్సిడీపై వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏవో గీతాదేవి మాట్లాడుతూ నారుమడి దెబ్బతిన్న రైతులకు ఎకరానికి 30 కిలోలు విత్తనాలు అందించనున్నామన్నారు. అడవికొలను గ్రామానికి 321 క్వింటాళ్ళ విత్తనాలు సొసైటీకి సరఫరా చేసినట్లు తెలిపారు. 30 కిలోల బ్యాగు రూ.1134లు కాగా, సబ్సిడీ రూ.907.2లు పోను రూ.226.8లు రైతు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు హనుమంతు, ప్రసాద్, రైతులు నిమ్మల వెంకటసుబ్బారావు, జి.సుబ్బారావు, మాణిక్యాల సత్యనారాయణ, పాపోలు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కుల చట్టం 27/2023 వెంటనే రద్దు చేయాలి

## రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



నిడదవోలు డిసెంబర్ 18 (ప్రభాతవార్త) : అక్టోబర్ 31నుండి జీవో నెంబర్ 512తో అమల్లోకి వచ్చిన నల్ల చట్టం "ఆంధ్ర ప్రదేశ్ భూ హక్కుల చట్టం (%ూజూ% ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023. వెంటనే రద్దు చేయాలని %ఖఎూ% ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశానికి. %ఎజఝం% రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో. బార్ అసోసియేషన్. %దీశ్రా%. న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు . ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ చట్టం అమలు వల్ల దళితులు బలహీన వర్గాలకు. చిన్న సన్నకారు బడుగు బలహీనరైతులకు ముప్పు పొంచివుంది. ప్రజల స్థిరాస్తుల విషయంలో వివాదాలు తలెత్తినప్పుడు ఆ వివాదాలు పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యునల్స్ అధికారాలు ఇవ్వడం ద్వారా ట్రిబ్యునల్ ఉత్తర్వులుపై నేరుగా హైకోర్టుకు మాత్రమే అప్పీల్ చేసుకొనే అధికారాలు ఇచ్చారు దీనివల్ల బలహీనుడు న్యాయానికి దూరం అవుతాడు. సామాన్యులు హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసుకోవటం. అంటే చాలా డబ్బుతో కూడుకున్న వ్యవహారంఇది దాదాపు అసాధ్యం .కావున ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించాలని టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రవికుమార్. సీనియర్ న్యాయవాదులు యామన శ్రీనివాస రావు. ఎస్ సూర్యనారాయణ ఎమ్మెస్సార్ ప్రసాద్. వెంకట రమణ. మత్తి అర్జునుడు, ఎండి మహబూబ్ ఖాన్ ఎం. మంగన్న, బీఎస్పీ నాయకులు బయ్యే మునీంద్రా, న్యూడెమోక్రసీ నాయకులు ఈమని గ్రీష్మ కుమార్ మహిళా న్యాయ వాదులు పాల్గొన్నారు.

# హోరెత్తిన అంగన్వాడి సమ్మె








నరసాపురం ప్రభాతవార్త :నరసాపురంలో సీఐటీయూ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరసన సమ్మె రోజు రోజుకు ఉధృతమవుతుంది. 7 వ రోజైన శుక్రవారం నరసాపురం బస్ స్టాండ్ సెంటర్ నుంచి నరసాపురం డివిజన్ కు చెందిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ భారీ సంఖ్యలో ర్యాలీ చేస్తూ మెయిన్ రోడ్డు, గాంధీ సెంటర్, పాత బజార్, పంజాసెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్ మీదుగా ఆర్డీఓనరసాపురంలో సీఐటీయూ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరసన సమ్మె రోజు రోజుకు ఉధృతమవుతుంది. 7 వ రోజైన శుక్రవారం నరసాపురం బస్ స్టాండ్ సెంటర్ నుంచి నరసాపురం డివిజన్ కు చెందిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ భారీ సంఖ్యలో ర్యాలీ చేస్తూ మెయిన్ రోడ్డు, గాంధీ సెంటర్, పాత బజార్, పంజాసెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. వీరితో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలన్, జనసేన పార్టీ నాయకులు బొమ్మిడి నాయకర్, రెడ్డి అప్పలనాయుడులు కూడా డిమాండ్లతో కూడిన ప్లకార్డులను పట్టుకుని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అచ్యుత అంబరీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కానురి తులసి, ఏ. రాణిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి నిరసన కార్యక్రమాలు చేపడితే ఆ తాళాలను ప్రభుత్వ అధికారులు బద్దలుగొట్టి సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తో పనులు చేయించడం దారుణమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలన్నారు. అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రభుత్వ భీమా వర్తింప చేసి ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. బొమ్మిడి నాయకర్, రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ న్యాయమైన అంగన్వాడీ ఉద్యోగులు కోరికలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమయిందన్నారు. పాదయాత్ర లో జగన్ ఇచ్చిన హామీలన్ని అటకెక్కాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడీ సమస్యలు



పరిష్కరిస్తామన్నారు. వీరు చేస్తున్న న్యాయమైన సమ్మెకు జనసేన పార్టీ అన్ని రకాలుగా ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా ఉపధ్యక్షుడు తెలగశెట్టి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడీ సమస్యల మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజనీ, నిర్మల కుమారి, రాజేశ్వరి, జీ. వెంకటలక్ష్మి, ఏ.నీలిమ పాల్గొన్నారు కార్యాలయానికి చేరుకున్నారు. వీరితో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలన్, జనసేన పార్టీ నాయకులు బొమ్మిడి నాయకర్, రెడ్డి అప్పలనాయుడులు కూడా డిమాండ్లతో కూడిన ప్లకార్డులను పట్టుకుని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అచ్యుత అంబరీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కానురి తులసి, ఏ. రాణిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి నిరసన కార్యక్రమాలు చేపడితే ఆ తాళాలను ప్రభుత్వ అధికారులు బద్దలుగొట్టి సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తో పనులు చేయించడం దారుణమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలన్నారు. అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రభుత్వ భీమా వర్తింప చేసి ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. బొమ్మిడి నాయకర్, రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ న్యాయమైన అంగన్వాడీ ఉద్యోగులు కోరికలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమయిందన్నారు. పాదయాత్ర లో జగన్ ఇచ్చిన హామీలన్ని అటకెక్కాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వీరు చేస్తున్న న్యాయమైన సమ్మెకు జనసేన పార్టీ అన్ని రకాలుగా ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా ఉపధ్యక్షుడు తెలగశెట్టి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడీ సమస్యల మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజనీ, నిర్మల కుమారి, రాజేశ్వరి, జీ. వెంకటలక్ష్మి, ఏ.నీలిమ పాల్గొన్నారు

# పోలంబడి కార్యక్రమం ద్వారా అవగాహన మరింత పెంచుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం రైతులు పొందాలి..





గణపవరం:డిసెంబరు 18,2023.: సోమవారం గణపవరం మండలం అప్పనపేట గ్రామంలో డా.వైయస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, స్థానిక శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) , జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్యమైన పంటలు పండిస్తే అందరికీ ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నాకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, సేంద్రియ వ్యవసాయం చూచుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ కార్యక్రమానికి వచ్చానని ఆమె తెలిపారు. ఎక్కువ మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడితే పంట దిగుబడి తగ్గి, అధిక ఖర్చు ఆయి రైతులు నష్టోతున్నా రన్నారు. మన సేంద్రియ పద్దతులు ద్వారా వ్యవసాయం చేసినట్లయితే ఖర్చు తగ్గుటతో పాటు ఆరోగ్య వంతమైన పంటలు పండించు కొవటానికి, రైతులు ఆర్ధికంగా బలోపేతం అవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. మన ఆరోగ్యంతో పాటు మన భూమికూడా ఆరోగ్యంగా ఉండేలా కాపాడు కోవాలని ఆమె తెలిపారు. ప్రకృతి సేద్యానికి అడుగులు వేసేలా రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయం తప్పనిసరిగా చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. పంట పొలాలు, కాయగూరలు, పండ్లతోటలకు ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వినియోగిస్తున్నదున గాలి, నీరు, మట్టి అన్ని కలుషితంగా మారాయన్నారు. పంట పెట్టుబడి వ్యయంలో ఎక్కువ శాతం రసాయనిక ఎరువులు, పురుగు మందులపై వెచ్చిస్తున్నారన్నారు. దీనివలన భూమి భౌతిక, రసాయనిక మార్పులకు లోనై పంటల సాగుకు యోగ్యం కాకుండా, ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని వివిధ పరిశోధనలలో తేలిందన్నారు. కషాయాలు, సేంద్రియ ఎరువులను తయారు చేసుకుని పంటలు పండించాలన్నారు. తద్వారా భూసారం పెంపొందటంతోపాటు, పర్యావరణాన్ని కాపాడుకో కలిగినవారవుతామని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.

## ఆంబోతు తిప్ప లో ఘనంగా షష్టి మహోత్సవములు



మొగల్తూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధి ఆంబోతు తిప్ప లో సోమవారం నిర్వాహకులు సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి వేకువ జామున భారీగా తరలివచ్చి సుబ్రమణ్య స్వామికి పసుపు కుంకుమ పూలమా లలతో అలంకరించి అనంతరం తమ వెంట తీసుకువచ్చిన పాలు త్యాగాలు సలిమిడి పానకం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నైవేద్యంగా సమర్పించారు భక్తులు తమ కోరికలు తీర్చమని వేడుకున్నారు ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల బుట్ట బొమ్మలతో భజన కార్యక్రమం నిర్వహించారు భక్తులకు ఆలయ నిర్వాహకులు భారీగా అన్న సమారాధన నిర్వహించారు సాయంత్రం ఎనిమిది గంటల దాకా అసలు దీవి నుండి జెట్టిపాలెం వరకు రోడ్లు భక్తులతో సందడి నెలకొంది భక్తులకు ఎటువంటి అసౌక్యం కలగకుండా ఆలయ నిర్వహకులు ఒక కమిటీ ఏర్పాటు ఆవరణలో తగిన ఏర్పాట్లు చేశారు

## కైకరం నాగమ్మను దర్శించిన ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రు, డిసెంబరు 18, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో వేంచేసియున్న నాగమ్మ వారిని సోమవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, షష్ఠి పర్వదినం సందర్భంగా ఆలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఐదు రోజుల పాటు ఆలయం వద్ద తిరునాళ్ళ ఉత్సవాలు జరగనున్నాయి.

## దీర్ఘకాల వ్యాధులను నయం చేయడమే వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ లక్ష్యం ఎమ్మెల్యే చెరుకువాడ




పెనుమంట్ర, డిసెంబర్–18, ప్రభాతవార్త: దీర్ఘకాల వ్యాధులను నయం చేయడమే లక్ష్యం వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ లక్ష్యం అని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం కొడమంచిలిలో వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ బ్రౌసర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ. 5.00 లక్షలు నుండి రూ.25.00 లక్షలు వరకు వైద్యానికి అయ్యే ఖర్చు నేరుగా ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం చాలా అభినందనీయం అని అన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా 108 అంబులెన్సు ద్వారా, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా జగనన్న ప్రభుత్వంలో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్యమె ప్రధాన ఎజెండా గా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ వేమవరం ఆసుపత్రి డా. సత్యవతి, ఆచంట మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సుంకర ఇందిరా సీతారామ్, ఆచంట మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, ఎంపిటిసిలు యల్లమెల్లి బేబీ రాజేష్, నాగ దుర్గా భవాని నరేంద్ర, ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, వైసీపీ ఎస్సి మండల అధ్యక్షులు కొండేటి రమేష్, ఏఎంసి డైరెక్టర్ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి వనమరాజు, రొక్కాల రాజ్ కుమార్ తదితరులు పాల్గున్నారు

## చింతలపూడి ఎంపీడీవో ఆఫీసు నందు మెగా ఆరోగ్యశ్రీ అవగాహన సదస్సు



చింతలపూడి ప్రభాకర్ డిసెంబర్ . 18: చింతలపూడి : ఎంపీడీఓ ఆఫీస్ నందు మెగా ఆరోగ్య శ్రీ అవేర్ నెస్ ప్రోగ్రామ్ చింతలపూడి ఎంపీడీఓ మురళి కృష్ణ, ఎంపీపీ డాక్టర్ రాంబాబు, జడ్పిటిసి నీరజ.పాల్గొన్నారు రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం రాకముందు 748 ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు ఉండగా, జగన్ ప్రభుత్వం వచ్చాక 2,413 ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ వర్తింపు .ప్రస్తుతం రాష్ట్రంలోని 4 కోట్ల 25 లక్షల మంది ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చినట్లు ముఖ్యమంత్రిజగన్ వెల్లడించారు.

## 23నుండి సంక్రాంతి సంబరాలు:రంగసాయి




భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : శనివారం 23తేది నుండి సాంప్రదాయ బద్దంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని 36సంవత్సరాలుగా మన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దంపట్టేలా సంక్రాంతి, ఉగాది, దసరా, దీపావళి, అట్లతద్ది వంటి మన పండుగలను నిర్వహిస్తూ వస్తున్నామని కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. ఈ వేడుకలను 23వ తేదీ శనివారం ఉదయం గం. 10.30లకు పి.ఎస్.ఎమ్. గరల్స్ హై స్కూల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సంబరాల్లో గంగిరెద్ల విన్యాసాలు, బుడబుక్కల జంగందేవర, పిట్టల దొర, హరిదాసు వంటి ప్రాచీన కళావైభవాల ప్రదర్శనలు, సంక్రాంతి పాటలు, రంగవల్లుల పోటీలు నిర్వహిస్తామని రంగసాయి తెలిపారు. అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో మహిళా సంఘాలతో ఈ వేడుకలు, పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అందరూ ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయమని పత్రికా ముఖంగా రంగసాయి తెలిపారు.

## కలెక్టరేట్ వద్ద ఆగిగోల్డ్ బాధితుల ధర్నా




భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని లేనిపక్షంలో దశలవారీ ఉద్యమాలు నిర్వహించి వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేసి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాదితులు సోమవారం భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో అగ్రి బాధితుల సమస్యను తీరుస్తానని చివరి పైసా కూడా అందిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లేయించుకున్న జగన్ గద్దెనెక్కేక మడమ తిప్పారని కోనాల దుయ్యబట్టారు. బాదితులు ఎనిమిది రాష్ట్రాల్లో ముపై లక్షల మంది బాదితులున్నారని, ఎపిలో పన్నెండు లక్షల మంది బాదితులు వారి కుటుంబ సభ్యులు ఏభై లక్షల మంది ఓట్లు వేసి గెలిపించారని కోనాల గుర్తుచేశారు. అగ్రి బాదితులవి గొంతెమ్మ కోర్కెలు కావని అగ్రి యాజమాన్యం బాదితుల నుంచి 5,700 కోట్లు దోచేశారని వీటిలో 3,080 కోట్లు బాదితులకు ఇస్తే సరిపోతుందని, కోర్టు ఆదేశాల ప్రకారం అగ్రి యాజమాన్యం ఆస్థులు అమ్ముకోకుండా చర్యలు తీసుకోవాలని, హైలాండ్, యారాడ వంటి ఆస్థులను స్వాధీనం చేసుకుని బాదితులకు చెల్లించాలని కోనాల డిమాండ్ చేశారు. మృతి చెందిన అగ్రి బాదితులకు నాటి ప్రభుత్వం ఐదు లక్షలు ఎక్సగ్రేషియో ప్రకటిస్తే ఐదు కాదు పది లక్షలు ఇస్తామని జగన్ వాగ్ధానం చేశాడని ఇప్పుడు ఐదు లక్షలకు కూడా దిక్కులేదని విమర్శించారు. డిమాండ్ల సాధనలో భాగంగా దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని, ఆందోళనల్లో భాగంగా ఈ నెల 28, 29వ తేదీల్లో విజయవాడలో వేలాది మంది అగ్రి బాదితులతో 30 గంటల నిరసన దీక్ష చేపడ్తామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఎన్నికల్లో తగిన గుణపాఠం చేపుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ భీమవరం శాఖ కార్యదర్శి కె.గోపాలకృష్ణ, గౌరవాధ్యక్షులు ఎం.సీతారాంప్రసాద్, మహిళా ప్రతినిధి వై.నాగలక్ష్మి, ఎ.వి.రాంబాబు, ఎన్.పల్లయ్య, ఎం.సాయిబాబు, ఐ.వి.వి.సత్యనారాయణ, బి.సూర్యనారాయణ కె.విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శారద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష చీరలు పంపిణీ



ముదినేపల్లి డిసెంబర్ 18( ప్రభాతవార్త). మండలం పైయ్యేరు గ్రామంలో మిని క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ముఖ్య అతిథిగా త్రివిధుల శారద పాల్గొని పేదలకు 300 చీరలు పంచిపెట్టి అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న మహిళల అందరికీ లక్ష చీరల పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. దైవప్రభు సేవకులైన పాస్టర్ ఆశీర్వచనాలు తీసుకొని కైకలూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ, ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్క గ్రామంలోనూ ప్రతి ఒక కుటుంబానికి జగనన్న బాటలో ప్రజా సేవకు సహకరిస్తానని చదువుతోపాటు సామాజిక సేవా దృకృథంతో జగనన్న శారదా చారిటబుల్ ట్రస్ట్ స్థాపించానని ట్రస్టు ద్వారా నియోజకవర్గం లోని ప్రతి గడప లోను జగనన్న ఇచ్చిన ప్రజాసంక్షేమంకోసం కోసం అందించిన మధుర ఫలాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ జగనన్న విజయం కోసం ఆశయ సాధన కోసం ప్రజలకు తెలియపరుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుల మత రాజకీయాలకతీతంగా జగనన్న కోసం జగనన్న విజయం కోసం నాజీవితం ఉన్నంతవరకు నిరుపేద నిసహాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి నావంతుగా సహాయం చేస్తానని ఆమె తెలియజేశారు.

## జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షునిగా ఆకుల

అత్తిలి – డిసెంబర్ 18( ప్రభాత వార్త ): జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షునిగా ఆకుల సాయి ని నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని మార్నిడి బాబ్జి అందచేశారు. . కొత్తగా పార్టీలోకి చేరిన వారికీ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. తణుకు కాంగ్రెస్ నాయకులు కడలి రామారావు , దిరిసిపో రామకృష్ణ , గౌస్ ఖాన్ , మల్లిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## కోయ రాజా కు అవార్డ్ ఘన సన్మానం



భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త :శ్రీ శ్రీ కళావేదిక ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం తాడేపల్లి గూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్ నందు శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా నటుడు, రచయిత కోయ రాజా కు అవార్డ్, సర్టిఫికెట్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి కమిటీ సభ్యులు, కళాకారులు, కవులు, కళా పోషకులు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధితునికి రూ 11 వేలు ఆర్థిక సహాయం



భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : ఆపదలో ఉన్నవారిని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిడిపి బిసి సాధికారత కమిటీ డైరెక్టర్ ఘంటా త్రిమూర్తులు అన్నారు. సోమవారం శ్రీనివాస థియేటర్ సెంటర్ లోని తన కార్యాలయం వద్ద పక్షవాతంతో బాధపడుతున్న బాధితునికి రూ 11 వేలు ఆర్థిక సహాయం అందించారు. కొయ్యలగూడెంకు చెందిన తుపాకుల శ్రీనివాస్ పక్షపాతంతో బాధపడుతున్నారు. వారి కుటుంబ సభ్యులు తమను సంప్రదించడంతో వైద్య ఖర్చులు నిమిత్తం రూ 11 వేలు వారికి అందించామని తెలిపారు. ఇటువంటి వారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో గంటా నాగలక్ష్మి, తిప్పా ముత్యం, గంటా దుర్గారావు, బొక్కా అప్పారావు, యలమంచిలి శ్రీను, విన్నకోట వినాయక్, రాజు, దొర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం సుబ్బంపేట ఎంపీపీ పాఠశాల, గరుఢ పక్షి నగర్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అమృతల రంగా, గౌరవాధ్యక్షుడు నేలపోలు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు నాగార్జున, సంఘ కార్యదర్శి పఠాన్ బాజీ, ఇమ్మంది శ్రీను, ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సష్టి మహోత్సవ వేడుకలు



ముదినేపల్లి డిసెంబర్ 18( ప్రభాతవార్త) జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైనటువంటి సింగరాయపాలెం చెవురుపాలెం సెంటర్లో వేయించుకున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ షష్టి మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం వేలాదిమంది భక్తులతో దేవస్థానం ప్రాంగణం కిటకిటలాడిపోయింది. పాల పొంగళు ళ్ళ నైవేద్యాలు వంటశాల మహిళలతో కిక్కిరిసిపోయింది. అదేవిధంగా తెల్లవారుజాము నుండి నుంచి భక్తులు పుట్టలో పాలు పోసేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఇచ్చేశారు. నియోజకవర్గ ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ షష్టి ఉత్సవాలను ప్రారంభించారు. బత్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని దేవస్థానం సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారిని నేల సంధ్య తెలియజేశారు.

## ప్రతిభలో అమ్మ...నాన్న...గురువు శతక పద్యార్చన




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రతిభ స్కూలు ఆవరణలో అమ్మ... నాన్న.... గురువు శతక పద్యార్చన సోమవారం నిర్వహించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, 100 తెలుగు సంఘాల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 300మంది విద్యార్థులు తెలుగు పద్యాలను ఏకకాలంలో ఆలపించారు. ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మహాయజ్ఞంలో తమ పాఠశాల విద్యార్థులు పాలు పంచుకోవడం పట్ల ప్రిన్సిపల్ సరోజారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వంద దేశాల్లో శాంతి సద్భావన యాత్ర చేస్తున్న చిగురుమళ్ళ శ్రీనివాస్‌ను పలువురు కొనియాడారు.

## ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడిగా 'చిలుకూరి'



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడం ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడిగా చిలుకూరి సాయిబాబు తిరిగి నియమితులయ్యారు. 2023 నుంచి 2025వరకు ప్రాంతీయ అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. సోమవారం జంగారెడ్డిగూడెంలో జరిగిన సమావేశంలో సభ్యులు తీర్మానించారు. కమిటి గత రెండు కార్తీక వన సమారాధనల వరకు అందించిన సేవలకు గుర్తింపుగా ప్రస్తుత కార్యవర్గాన్ని కొనసాగిస్తూ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కూచిభట్ల రాము, నిడుమోలు చిరంజీవిరావు, లంకా నాగకుమార్, సమయమంత్రి రాధాకృష్ణ, కూచి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న లారీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం మసీదు సెంటర్‌లో సోమవారం స్కూటీని లారీ ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.అయితే, ఎక్కడా ట్రాఫిక్ సిబ్బంది కనిపించకపోవడం గమనార్హం. ట్రాఫిక్ సమస్యలపై జిల్లా అధికారులు జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా పలువురు వారి దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండాపోతుంది.

## లక్ష్మణ్లేశ్వరంలో ఆఖండ అన్న సమారాధన

### - ఆలయ వద్ద కిటకిటలాడిన భక్తజన సందోహం - చాగంటి చిన్న చేపట్టిన అన్న సమారాధన




ప్రభాతవార్త నరసాపురం రూరల్ : సుబ్బారాయుడు షష్టి సందర్భంగా లక్ష్మేశ్వరంలో శివాలయం వద్ద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం శిఖరం ప్రతిష్టాపన కార్యక్రమాలు సందర్భంగా జనసేన నాయకులు చాగంటి మురళీకృష్ణ చిన్న తలపెట్టిన భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా సాగింది. వేలాదిమంది సోమవారం జరిగిన అన్న సమారాధనలో భక్తజన సందోహం పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. నరసాపురం నియోజకవర్గం నుండి అన్ని పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరినీ సాధనంగా ఆహ్వానించి స్వామి వారి ఆలయంలో కండువాళ్ళతో సత్కరించారు. చాగంటి సోదరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున జరిగిన సమారాధన భజన మండలి భక్తి గీతాలు భక్తులను అలరించాయి.ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు పలువురు ముఖ్య ప్రజాప్రతినిధులు ఈ అన్న సమారాధన కార్యక్రమానికి వి చ్చేశారు.తీర గ్రామాల నుండి మహిళల సైతం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : యువగళం పాదయాత్ర ముగింపు సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 20వ తేదిన యువగళం – నవశకం ముగింపు సభ జరుగుతుందన్నారు. ఈ సభకు జంగారెడ్డిగూడెం నుంచి రెండు మినీ బస్సులు, 40 కార్లలో పార్టీ శ్రేణులు తరలివెళ్ళనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్, బొబ్బరాజు పాల్‌కుమార్, నంబూరి చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, ఏఐటీయుసీ నాయకులు బుచ్చిబాబు, ఇఫ్టూ నాయకులు రామ్మోహన్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం, సీఐటీయు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగమణి హెచ్చరించారు. సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద 10 మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా నిర్వహించారు. సీఐటీయు కార్యదర్శి షేక్ సుభాషిణి, పటాన్ మస్తాన్, పసల సూర్యారావు, టీపీఎస్.రాజు, ప్రాజెక్టు లీడర్ కుమారి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

### తెదేపా నేత మందపాటి



చాట్రాయి, డిసెంబర్18, ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా గద్దే దింపుదామని ఎదురుచూస్తున్నారని ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి అన్నారు.సోమవారం చాట్రాయిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక రైతులతో పాటు ఏ వర్గానికి ప్రయోజనం జరిగింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా అంగనవాడి వర్కర్లు హెల్పర్లు న్యాయమైన కోర్కెలతో సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోకుండా నియంతగా పాలన సాగిస్తున్నారని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు. రైతులు విషయానికొస్తే తుఫాన్ ప్రభావం వల్ల ఎంతో మంది రైతులు పంటలు నష్టపోతే ముఖ్యమంత్రి దీనిపై సరైన రీతిలో స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇక మంత్రులు ఎమ్మెల్యేలు బస్సు యాత్రలు చేస్తూ ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు.మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను 70 శాతం పూర్తి చేసామని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక తట్ట మట్టి కూడా తీయలేదని ఆయన దుయ్యబట్టారు. నూజివీడు శాసనసభ్యులు కూడా రైతులకు ఉపయోగపడే ఈ పథకం పై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ప్రధాన రహదారులు సైతం గోతులు మయంగా మారితే పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం,అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటున్నారని అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల సొమ్మును కూడా కైంకర్యం చేసి పంచాయతీ వ్యవస్థనే భ్రష్టు పట్టించారని ఆరోపించారు. పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కంచర్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు



చాట్రాయి, డిసెంబర్18, ప్రభాతవార్త చాట్రాయి మండలం మండల విద్యాశాఖ సమగ్ర శిక్షా నందు పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సి ఆర్ పి లు మరియు పిటిఐలకు పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులు పెన్ డౌన్ చేసిన విషయం తెలిసిందే. అయితే 20వ తేదీ నుండి తలపెట్టబోయే నిరవధిక సమ్మె కు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు డి పి ఆర్ టి యు, ఎస్ టి యు, యుటిఎఫ్ లతోపాటు ఉపాద్యాయులు కూడా మద్దతు ఇస్తున్నట్లు యూనియన్ నాయకులు అమరయ్య, రాము, మహబూ, పెదరమేష్, నాగేశ్వరరావు,చిన్న రంబాబు తదితరులకు మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. సమ్మెకు మద్దతు తెలిపిన ఉపాధ్యాయులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు.

## కవిటం గ్రామంలో తాటాకిళ్ళు దగ్ధం



పోడూరు, డిసెంబర్ 18, ప్రభాత వార్త : మండలం కవిటం గ్రామంలో దాసరి సత్యనారాయణ, సావిత్రి లకు చెందిన తాటాకు నివాసం షార్ట్ సర్క్యూట్ వల్ల దహనమైనది. వారు వృద్ధులు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉండడం పట్ల పలువురు ఆర్థిక పడవద్దని హామీ ఇచ్చారు.

### వావిలాలపాడులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న
## వైసీపీ కన్వీనర్ పి.వి. ఎల్. నరసింహరాజు

కాళ్ల డిసెంబర్ 18, (ప్రభాతవార్త): ప్రజలందరికీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పి.వి.ఎల్. నరసింహారాజు అన్నారు. మండలంలోని కలువపూడి పంచాయతీ పరిధిలోని వావిలాలపాడులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పుట్టలోపాలు పోశారు. పెన్మెత్స దుర్గాప్రసాద్ రాజు ఉద్దేశ సహకారంతో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని కుమారునిగా పూజలందుకునే సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పురాణాల పరంగా ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తండ్రికే జ్ఞానబోధ చేసిన కుమారునిగా సుబ్రహ్మణ్యస్వామి అన్ని దైవాలతో తనకున్న ప్రత్యేకతను చాటుకున్నారు. ఆరు ముఖాలతో కూడిన స్వామిని నిత్యం భక్తుల చేత పూజలందుకునే సుబ్రమణ్యేశ్వరునికి షష్టి సందర్భంగా విశేష పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇద్దిరెడ్డి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వేగేసిన జయ రామ కృష్ణంరాజు, పెన్మెత్స దుర్గాప్రసాద రాజు, ముదుండి మురళిరాజు, తోటకూర సీతారామరాజు (చిన్నా), సానబోయిన నాగరాజు, రేవు వెంకటేశ్వరరావు, పుప్పాల శేషుబాబు, బండారు రాఘవులు, మంతెన రాంబాబు, మంతెన సూర్యనారాయణ రాజు, సాగిరాజు సూర్యనారాయణ రాజు, కంతేటి రాంబాబు, గొల్ల వెంకట సత్యనారాయణ (పండు), బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

### యువగలం పాదయాత్ర ముగింపు సభకు తరలి రండి......
## మండల అధ్యక్షుడు పాల పల్లి నరేష్



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 18 :ఈ నెల 20 తేదీన విజయనగరం జిల్లా పోలిపల్లిలో మధ్యాహ్న 2 గంటలకు జరిగే యువ గళం పాదయాత్ర ముగింపు సభకు కొయ్యలగూడెం మండలం నుండి తెలుగుదేశం మరియు జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి పిలుపునిచ్చారు. మొన్న జరిగిన మిఛాంగ్ తుఫాన్ ప్రభావంతో రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయినా రైతులను ఆదుకోవడంలో జగన్ పరిపాలన విఫలం చెందిందని, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం మరియు జనసేన పార్టీ తోనే సాధ్యం అవుతుందని, జగన్ నిర్లక్ష్య వైఖరి పాలన పోవాలని తెలియజేశారు. ముఖ్యంగా లోకేష్ గారి పాదయాత్ర విజయవంతం చేసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శిఖర ప్రతిష్ఠ మరియు చాగంటి మురళీకృష్ణ(చిన్ని) చాగంటి పార్థ సారథి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవ మరియు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు. ప్రభాతవార్త నరసాపురం రూరల్

## పడమట పాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నీ దర్శించుకున్న మాజీ మంత్రి కొత్తపల్లి

మొగల్తూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం మొగల్తూరు పడమట పాలెం గ్రామంలో వేంచేస్తున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా సోమవారం మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సాల్వకప్పి మెడలో పూలమాలు వేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు అనంతరం ఆయనకు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ముక్కు పుల్లయ్య నాయుడు గురు శ్రీనివాసు దేశం శెట్టి శ్రీనివాస్ మెండు రాజేష్ కుమార్ సుబ్బారాయుడు అభిమానులు ఆయన వెంట ఉన్నారు

## చింతలపూడి టౌన్ లో సెంటర్ లైటింగ్ వెలిగించండి మహా ప్రభో.

చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 18 : చింతలపూడి గ్రామపంచాయతీ నగర పంచాయతీ అయినా అంతా శూన్యం చింతలపూడి టౌన్ లో ఉన్న సెంటర్ లైటింగ్ నగర పంచాయతీ అయినా ఇప్పటివరకు సెంట్రల్ లైటింగ్ లేదు ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకోవడం లేదు నగర పంచాయతీ కమిషనర్ జాయిన్ అయినా ఇప్పటివరకు సెంట్రల్ లైటింగ్ లేదు వీధిలైట్లు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు నగరపంచాయతీకి చెల్లించవలసిన బకాయిలు వసూలు చేస్తున్నారు గాని అభివృద్ధి కనపడటం లేదని చింతలపూడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కమిషనర్ స్పందించి అసెంబ్లీఎన్నికలు జరుగుతాయని అధికార యంత్రాంగం ఒక పక్క చెబుతున్న సంబంధిత అధికారులు నాయకులు పెడచెవిన పెట్టి పట్టించుకోవడంలేదని ఒక పక్కన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నగర పంచాయతీ కమిషనర్ స్పందించి సెంట్రల్ లైటింగ్ వెలుగు చూపాలని పలువురు కోరుచున్నారు

# యువగళం పాదయాత్ర ముగింపు సభకు రావాలి
## జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్



కాళ్ల డిసెంబర్18 (ప్రభాతవార్త) : యువగళం ముగింపు సభకు జిల్లా నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమరానికి సై అంటూ పసుపు సైన్యం ముందుకు సాగుతుందన్నారు. ఈసభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పసుపు సైనికులు వస్తున్నారన్నారు. యువగళం ముగింపు సభ నవశకానికి నాంది అన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మన రాష్ట్రం అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరవుతారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లాలో ముగింపు సందర్భంగా భారీ బహిరంగసభ నుంచే ఎన్నికల శంఖారావం ప్రారంభించనున్నారని తెలిపారు. యువగళం ముగింపు సభకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తరలిరావాలని వీరవల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి ప్రత్యేక పూజలు



చాట్రాయి, డిసెంబర్ 18, (ప్రభాతవార్త): సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా చాట్రాయి మండలంలో పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు గావించారు. షష్టి సందర్భంగా కొందరు పుట్టలో పాలు పోయగా ఆలయాలలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం నుండి అభిషేకాలు అనంతరం కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనగా వందలాది మంది భక్తులు కళ్యాణాన్ని వీక్షించారు. మండల కేంద్రమైన చాట్రాయి శివాలయంలో, పిరిది సాంబశివ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించారు. ఆదివిధంగా పలు గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో తమ కోర్కెలు నెరవేరాలని స్వామివారిని వేడుకున్నారు. దీనితో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# మున్సిపల్ స్కూల్ స్వీపర్ల వేతనాలు ఇవ్వండి



అత్తిలి – డిసెంబర్ 18( ప్రభాత వార్త ):మునిసిపల్ స్కూల్ స్వీపర్స్ గత 8నెలలుగా ఉన్న బకాయిలు వెంటనే ఇవ్వాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్ డిమాండ్ చేశారు. స్థానిక స్కూల్స్ తనిఖీ నిమిత్తం తణుకు వచ్చిన డిఇఓ ని సిఐటియూ ఆధ్వర్యంలో స్కూల్ స్వీపర్స్ సమస్యలు పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూమునిసిపల్ స్కూల్స్ లో అనేక సంవత్సరాలనుండి పనిచేస్తున్న వారిని మండల ఎడ్యుకేషన్ లో విలీనం చేశారని అన్నారు. గత ఏప్రిల్ నుండి నేటికీ వరకు రూ.4000 ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.ఒక పక్కన ధరలు ఆకాశనంటుతున్న తరుణంలో కూడా నెలకు రూ.4000 తో ఏలా బ్రతుకు తారని ప్రశ్నించారు.కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు.మునిసిపల్ స్కూల్స్ లో ఉన్న విధంగానే ప్రభుత్వం స్కూల్ స్వీపర్ మరియు శాంటేషన్ పోస్టు కొనసాగించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ శాఖ, విద్యా శాఖ ఈ విషయంలో సమన్వయం చేసుకొని స్వీపర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.డిఇఓ రమణ మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు గార రంగారావు, పి డి. మూర్తి, పాలని శారద, కొంగరాపు సత్యవతి, నాసరి రత్నం, బంగారమ్మ,పి. సత్యవతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ చే మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా శిబిరం

అత్తిలి – డిసెంబర్ 18( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్ర శేఖర్ తెలిపారు. 310 మందిని పరీక్షించగా 60 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. తగిన వ్యాయామం ఆహార నియంత్రణ , అవసరమైన మందులు వాడాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమం లో పట్నాల బాబు , దాసం బాబ్జి , యాతం రాంబాబు , దొడ్డిపట్ల కోటేశ్వరరావు వడ్డీ కొండబాబు , సీతాల వెంకట నారాయణ , దొడ్డిపట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## ఆధ్యాత్మికత తోనే మనశ్శాంతి - ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాతవార్త పాలకొల్లు : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో మెలిగినప్పుడే మనశాంతిని పొందగలరని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామికి నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. పాలకొల్లు పట్టణ హౌసింగ్ బోర్డు రామాలయం వద్ద జరిగిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ వందలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివార్ల కళ్యాణాలను తిలకించడం భక్తి బావంను పెంచుతుందన్నారు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.





## పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ఆరోగ్యశ్రీ లక్ష్యం : మేయర్ నూర్జహాన్



ప్రభాతవార్త–ఏలూరు : పేద మధ్యతరగతి కుటుంబాల వారు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితి 25 లక్షలు రూపాయల వరకు వర్తింప చేయడం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు విరజిల్లుతున్నాయని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం పొందడం ఎలా మెగా అవగాహన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులకు,అధికారులకు, సిబ్బందికి, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైస్.జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ ఒక పండగ దినం అన్నారు. దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆనాడు ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం కులం, మతం,పార్టీలు, బేధాలు లేకుండా కేవలం పేద,మధ్య తరగతి వారికి ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి పేదల పాలిటి దేవుడయ్యాన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ%శీ% మారాక వచ్చిన ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసి పేదల కుటుంబాలు చీకటిమయం చేశారన్నారు. సంవత్సరానికి 10 లక్షల రూపాయలు ఉండే ఆరోగ్యశ్రీ వైద్యం ఖర్చును 25 లక్షల రూపాయలు వర్తింపు చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోజున ప్రారంభించారన్నారు. ఇది పేదల జీవితాలకు ఒక భరోసా అన్నారు. అయితే ఈ ఆరోగ్య శ్రీ వైద్యం ఖర్చును ఎలా ఉపయోగించుకోవాలో అందరికీ తెలియడం కోసం ఈ రోజున మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యం,అభివృద్ధి ఎదుగుదలే ముఖ్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి పేద మధ్య తరగతి వారి పట్ల ఎంతో అభిమానం ప్రేమతో కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రవేశపెట్టి పథకాన్ని అర్హులైన వారందరూ ఉపయోగించుకోని ఆరోగ్యంగా ఉండాలని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అందరూ గుర్తుపెట్టుకుని మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం కోసం అందరూ సహకరించాలని ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ ఎంహెచ్ఓ మాలతి,పలువురు కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్య కళ్యాణ మహోత్సవం



ప్రభాతవార్త–ఏలూరు : శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా స్థానిక 40వ డివిజన్ కొత్తపేట రామాలయం వద్ద వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం కమిటీ ఆధ్వర్యంలో మొదటి కళ్యాణం నిర్వహించగా మద్రపు జగదీశ్వరరావు, నాగలక్ష్మి దంపతులు కన్య దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఆచార్యులు ద్వారకా ఆధ్వర్యంలో జరిగాయి.

# ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి



వేలేరుపాడు, డిసెంబర్ 18(ప్రభాత వార్త): సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యదర్శి సోయం చందర్రావు అధ్యక్షతన ధర్నా సదస్సు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జంగారెడ్డిగూడెం డివిజన్ పార్టీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపులో లేని రామవరం మేడేపల్లి గ్రామపంచాయతీల రైతులు సాగు చేస్తున్న ప్రభుత్వ భూమి (అసైన్మెంట్) భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ రామవరం మేడేపల్లి గ్రామపంచాయతీల రైతులకు పట్టీ లేని కొత్త వ్యవసాయ రుణాలు ఇవ్వాలని ఏటీఎం సెంటర్ ను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని పాత వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా డిమాండ్ చేస్తుందని అన్నారు అనంతరం మండల తాసిల్దార్ గారికి మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ గారికి పలు సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కట్టం వీరస్వామి కారం సత్యవతి పార్టీ మండల నాయకులు కారం బాబురావు మడకం నాగేశ్వరరావు కట్టం రాంబాబు సోయం దుర్గారావు లంకపల్లి శివ కారం భాస్కర్ మడకం ప్రకాష్ గొప్ప ధర్మయ్య చిచ్చిని రాజులు రవ్వ వెంకటేష్ స్వయం వసంత గద్దాల రమణ సున్నం దుర్గమ్మ అరుణోదయ కళాకారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి కార్యకర్త మృతికి సంతాపం



పెనుమంట్ర-ప్రభాతవార్త :అచంట వేమవరం గ్రామంలో పసల పేటకు చెందిన టిడిపి కార్యకర్త పసల కిరణ్ కుమార్ (46) గుండెపోటుతో మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేత వీరయ్య, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ నెక్కంటి వీరవెంకట సత్య ప్రభాకర రావు, టిడిపి నాయకులు దొంగ నాగార్జున, బి.కే సత్యనారాయణ, గుడాల శ్రీనివాస్, నెక్కంటి సత్తిబాబు మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## పాముల పర్రు లో అఖండ అన్న సమారాధన....



ఉండి, డిసెంబర్18. ప్రభాత వార్త :మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి షష్టి మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అఖండ అన్న సమారాధన కార్యక్రమానికి ఉండి కోలమూరు రామాపురం కొండగూడెం చిన్న కాపవరం పెదకాపవరం పులగొర్ల నుండి వందలాది భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహణ కమిటీ తగిన ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహణ కమిటీ చైర్మన్ మారిశెట్టి రాంబాబు, కేశన యాదగిరి, కోమటి నాగేశ్వరరావు ,మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో గ్రామమంత సుభిక్షంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం స్వామివారి ఉత్సవాలను అంగరంగ వైభోగం గా నిర్వహించడమే కాకుండా అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతకుమారి బలుసులరావు, పోతినీడి శ్రీనివాస్, ముసలయ్య, గంధం రాంబాబు, ఉమామహేశ్వరరావు, చినిమిల్లి ప్రసాదు, భాస్కరరావు, ఒరేయ్ సముద్ర మూర్తి, గజ్జల కేశవరావు, కమ్మిల వీరాస్వామి ,చిలిగిశెట్టి నరసింహారావు, ఒరేయ్ ఎంకన్న, మోపిదేవి ఆంజనేయులు, గంగయ్య, బర్రె త్రిమూర్తులు, ఒరేయ్ నరసింహమూర్తి, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల కోసం అధికారుల బాధ్యతగా పని చేయాలి



జీలుగుమిల్లి, డిసెంబర్–18, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల కోసం అధికారులు భాద్యతగా పని చేయాలని భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు కరిబండి నాగరాజు కోరారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం కొరుటూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమానికి, సార్వా భౌమాత్వానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ గ్రామానికి సరైన రహదారి కూడా లేదని విచారణ వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరు గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి శ్రీను, ఈ ఓ పి ఆర్ డి కే శ్రీనివాసరావు, జీలుగుమిల్లి మండల వ్యవసాయ అధికారి గంగాధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, స్థానిక సర్పంచ్ ఇండెల విజయలక్ష్మి, ఎంపీటీసీ అరగంటి పెంటమ్మ, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, బిజెపి నాయకులు రేపాక గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 18: ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తోలేరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని రాయకుదురు, నడపనవారి పాలెం, తోకలపూడి గ్రామాలలో సుబ్రహ్మణ్యం షష్టి ఆలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తుల స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయాల వద్ద ఏర్పాటుచేసిన అఖండ అన్న సమారాధనలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో చవాకుల సత్యనారాయణమూర్తి, పోలిశెట్టి సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్ కుమార్, గొలగాని సత్యనారాయణ, భోగిరెడ్డి శ్రీనివాస్, నాగరాజు శ్రీనివాసరాజు, చికిలే మంగతాయారు, మతల కాశి కాయల నాని బాబు తదితరులు పాల్గొన్నారు. పండితులు భైరవభట్ల మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వైస్సార్సీపీ నాయకులు లంక చిరంజీవి కి పరామర్శ



పాలకొల్లు ( పోడూరు ), డిసెంబర్ 18, ప్రభాత వార్త : వైస్సార్సీపీ నాయకుడు లంక చిరంజీవి తండ్రి బాబూరావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని పాలకొల్లు వైస్సార్సీపీ ఇంచార్జి గుడాల గోపాలకృష్ణ ( గోపి) చిరంజీవి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని బాబూరావు శవపేటికను గోపి మోశారు. ఈ కార్యక్రమాల్లో జేసీఎస్ జిల్లా కన్వీనర్ ఖండవల్లి వాసు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోలుకొండ ఏలియాభక్త సింగ్, నిమ్మకాయల రామకృష్ణ, పోడూరు యూత్ కమిటీ అధ్యక్షులు డి. నాగరాజు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు వైస్సార్సీపీ అన్యాయం చేస్తోంది : నిమ్మల



పోడూరు, డిసెంబర్ 18, ప్రభాత వార్త : వైస్సార్సీపీ దళితులకు 27పథకాలు రద్దుచేసి, అన్యాయం చేస్తోందని పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామనాయుడు అన్నారు. జిన్నూరు గ్రామంలో టిడిపి, జనసేన ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం జగన్ ప్రభుత్వంలో దళితులకు రద్దు అయిన 27 సంక్షేమ పథకాలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిర్వీర్యం వంటివి గడపగడపకు తీసుకువెళ్లే కార్యక్రమం నిర్వహించారు. జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో దళితులకు కొత్తగా సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా గత ముప్పై నలభై సంవత్సరాలు నుండి పొందుతున్న 27 పథకాలు రద్దయ్యయన్నారు. మరి ముఖ్యంగా దళిత ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ఎస్సీ సబ్ ప్లాన్ ను నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. దళితులను ప్రభుత్వం ఏ విధంగా మోసం దగా చేసిందో చెప్పేందుకు దళిత పేటలు, వాడల్లోకి వెళుతుంటే దళిత బిడ్డలు ఎదురొచ్చి ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావ్ ల స్ఫూర్తితో రాబోయే టిడిపి జనసేన ప్రజా ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి గొప్ప బాధ్యత..



ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు.. బాధ్యత అని నమ్మారామె. అందుకే బోధించడం, మార్కులొచ్చేలా చూడటంపైనే దృష్టిపెట్టలేదు. విద్యార్థులను ఇతర అంశాల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. పేద కుటుంబాల పిల్లలను విదేశీబాట పట్టిస్తున్నారు. సంభాన రూపవతి.. ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..

విద్యార్థులను ఎంతసేపూ మార్కులంటూ పరుగెత్తిస్తే.. మానసిక వికాసం సాధ్యమయ్యేదెలా? వాళ్ల ఆలోచనా పరిధి ఎలా పెరుగుతుంది. దానిలో మార్పు తేవాలనుకున్నా. మాది మన్యం జిల్లా పాలకొండ. ఎంఎ బిఇడి చదివి, శ్రీకాకుళం గురుకుల పాఠశాలలో ఉపాధ్యానిగా పనిచేస్తున్నా. పాఠాలే కాదు ఎక్స్‌ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్‌కీ ప్రాధాన్యమివ్వాలని నమ్ముతాను. అందుకే పిల్లలను వివిధ పోటీల్లో పాల్గొనేలా చూస్తా. 2016లో ప్రిన్సిపల్‌గా ఉన్నప్పుడు స్టెమ్ రంగాలపై వారిలో ఆసక్తి కలిగించాలని అటల్ టింకరింగ్ ల్యాబ్ మా కళాశాలకి వచ్చేలా చూశా. దీనిద్వారా కేంద్రప్రభుత్వం నుంచి నిధులతోపాటు అధునాతన సైన్స్ పరికరాలెన్నో వస్తాయి. వీటితో పిల్లలు ప్రాజెక్టులు చేయొచ్చు. సమాజంలో ఏ సమస్యనైనా సైన్స్ సాయంతో పరిష్కరించొచ్చనే ఆలోచన కలిగించడమే ఉద్దేశం. అంతేకాదు. ఏఐ, రోబోటిక్స్ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలూ పరిచయమవుతాయి.

**టాప్‌లో.. తప్పకుండా.** జాతీయస్థాయిలో ఏటా ఏటిఎల్ మారథాన్ నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా 300 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. మా విద్యార్థులు తయారు చేసిన. మురికి నీటిని మంచి నీటిగా మార్చడం, అంధులకు ప్రత్యేకమైన కుర్చీ, స్టిక్, రోబోలు వంటి సైన్స్ ప్రాజెక్కుటలెన్నో ఇక్కడ ఎంపికయ్యాయి. నేనెక్కడ పనిచేసినా మా స్కూలు టాప్ 20లో తప్పక ఉండేది. దీని ద్వారా ఎంపికైన మా విద్యార్థిని రష్యా వెళ్లడమే కాదు. రోబోటిక్స్‌లో 15 రోజుల శిక్షణతోపాటు అధ్యక్షుడు పుతిన్‌నీ కలిసింది. దేశవ్యాప్తంగా జరిగే సైన్స్ ఇంక్యుబేషన్, ఫెస్ట్‌లకీ తీసుకెళుతుంటా. 2016లో న్యూయార్క్‌లో నిర్వహించిన వరల్డ్ మేకర్‌ఫెయిర్‌లో 100 దేశాలు పాల్గొంటే మా పిల్లలు తయారు చేసిన రెండు రోబోలుఎంపికయ్యాయి. అమెరికా కొన్నేళ్లుగా కెనడీ లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ స్టడీ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీనిలో 8 దశల్లో వడపోతలు ఉంటాయి. ఎంపికైన విద్యార్థి ఇతర దేశాలవాళ్లతో కలిసి ఏడాది అక్కడ చదువుకోవచ్చు. ఖర్చులన్నీ నీతిఆయోగ్ భరిస్తుంది. 9, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు పాల్గొనవచ్చు. నేను 2020లో సమన్వయకర్త అయినప్పటి నుంచీ మా పిల్లలను పంపిస్తున్నా. ఏటా కనీసం ఇద్దరు మా విద్యార్థులు ఉంటున్నారు. ఈ ఏడాదికి ఇద్దరు ఇప్పటికే ఆరోదశకు చేరుకున్నారు కూడా. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లోణాలు. సమాజానికి సాయపడే గుణం వంటివెన్నో పరీక్షిస్తారు. అన్ని స్కూళ్లలో పిల్లలకు కొన్ని అంశాలిచ్చి రాయమంటారు. దాని ద్వారా ఎంపిక చేసి, దరఖాస్తు చేయిస్తున్నాం. వారికి అవసరమైన శిక్షణనీ ఇప్పిస్తాం. ఇవేకాదు.. విద్యార్థుల ఆసక్తినిబట్టి ఆటలు, నృత్యం అన్నింట్లో ప్రోత్సహిస్తున్నా.

**పురస్కారాలెన్నో....** 30 ఏళ్ల సర్వీసు.. వరుసగా పదేళ్ల ఉత్తమ ఉపాధ్యాయినిగా నిలిచా. శ్రీమతి సావిత్రిబాయి పూలే. ముఖ్యమంత్రి ఎక్సలెన్స్ సహా పురస్కారాలెన్నో అందుకున్నా. తొలిరోజుల్లో ఈవిడేంటి.. కూర్చోరు. కూర్చోనివ్వరు. ఏదో ఒక పోటీ అంటారు అనుకునేవారు. తర్వాతతర్వాత నా ఉద్దేశం అర్థం చేసుకొని టీచర్లంతా ముందుకొచ్చారు. మా విద్యార్థులకు కమ్యూనికేషన్, ఇంగ్లీష్, సైన్స్, మేథ్స్ ల్యాబ్‌లు ప్రారంభించాం. ఆసక్తి ఉన్నవారికి ఐఐటి, నీట్ శిక్షణతోపాటు కెరియర్ గైడెన్స్‌నీ ఇస్తున్నాం మా దగ్గరంతా పేద, కులీ కటుంబాల పిల్లలే. వాళ్ల అభివృద్ధి చెంది ఇంకొంతమందికి సాయపడే స్థాయిలో నిలపాలని నా కోరిక. అందుకే నన్ను నేను అప్‌డేట్ చేసుకుంటా. 150 వరకు ఆన్‌లైన్ కోర్సులు చేశా. టీచర్ ప్రొఫెషియన్సీ టెస్ట్ జాతీయ స్థాయిలో ఉంటుంది. ఏటా రాస్తుంటా, టీచర్లనూ రాయమంటా. నా దగ్గర చదివిన వారెందరో ఐఎఎస్, ఐపిఎస్, ఇంజినీర్లయ్యారు. ఆ సంతృప్తి కోసమే ఈ కష్టమంతా. ❑



# 3వ పాశురం



ఓఙ్గియులగళన్ద ఉత్తమన్ పేర్పాడి
నాఙ్గళ్ నంపావెక్కు, చ్చాఱ్ఱినీరాడినాల్
తీఙ్గిన్ఱినాడెల్లామ్, తిఙ్గళ్
ముమారిపెయ్‌దు
ఓఙ్గుపెరుంశెన్నె లూడకయలుగళ
పూవ్వుఙ్గువళైప్పోదిల్, పాఱివణ్డుకణ్పడుప్ప
తేఙ్గాదేపుక్కిరున్దు, శీర్తములైపఱ్ఱి
వాఙ్గ. కుడంనిఱైక్కుం,
వళ్ళల్పెరుంపశుక్కళ్

## ఓం తిరుప్పావై

నీఙ్గాదశెల్వం, నిఱైన్దేలో
రెమ్బావాయ్॥మూడవపాట
వామనునిగవచ్చి, వాయువేగమున ఎదిగి
అంబరంబున కెగసి, మూడులోకముల కొల్చి
దేవాదిదేవతలు సేవించు దేవుని
శ్రీహరిని కీర్తించి స్తోత్రములపాడి
శ్రీపాదసేవకై తీర్థమాడినోచ
అవనియంతయు దుర్భిక్షమంతరించు
నెలమూడువానలై పైరుపంటలు ఎదుగు
ఎర్రకలువలు విరయు, తుమ్మెదలు ముదియు
పాలసంపద పెరగు, లోకమున శాంతి పెరుగు
పరమేశ్వరుడు మెచ్చు, పరలోకములు మెచ్చు
ఇట్లు మన నోము మంచి ఫలమునిచ్చు.

**భావం:** బలి చక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడు లోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించుదాము. నెలకు మూడు వానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువ పూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరందాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** ఇహలోక, పరలోక సంపద పొందుటకు. ❑

# కొత్తిమీర వడలు..



కొత్తిమీర వడలు కరివేపాకు, కొత్తిమీరను దాదాపు అన్ని కూరల్లో వేస్తాం. బిర్యానీ అంటే పుదీనా ఉండాల్సిందే. అయితే కాస్త భిన్నంగా ఈసారి కొత్తిమీరతో వడలు వేసుకుని కరివేపాకు చట్నీతో బ్రేక్‌ఫాస్ట్ చేయండి. సాయంత్రం వేళ పుదీనా పరోటా రుచి చూడండి.

**కావలసినవి :** శనపిండి–రెండు కప్పులు, కొత్తిమీర–రెండు కప్పులు, బియ్యపిండి–ఒక టేబుల్‌స్పూన్, పసుపు–ఒక టీస్పూన్, జీలకర్ర–రెండు టీస్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–ఎనిమిది, అల్లం– అంగుళం ముక్క, పచ్చిమిర్చి–నాలుగైదు నూనె–పరిపడా. ఉప్పు–రుచికి తగినంత.

**తయారీ విధానం :** అల్లం, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి పేస్టులా తయారుచేసుకోవాలి. ఒక బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో బియ్యపిండి, తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లుపోసికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక జీలకర్ర, పసుపు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమర్చి పేస్టు వేసి వేగించాలి. కాసేపు వేగిన తరువాత కొత్తిమీర వేయాలి. ఒకనిమిషం పాటు వేగిన తరువాత శనగపిండి మిశ్రమం వేసి కలుపుకోవాలి. మిశ్రమం చిక్కగా అయ్యేంత వరకు ఉంచి దింపుకోవాలి. ఒక ప్లేట్‌లో సిల్వర్ ఫాయిల్ పేపర్ తీసుకుని దానిపై ఈ మిశ్రమం ఓయాలి. అంతటా సమంగా పరుచుకునేలా చేతితో ఒత్తాలి. చల్లారిక తరువాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# చాక్‌పీస్‌ని ఇలా కూడా..

చిన్న చిన్న వస్తువులే ఒక్కోసారి పెద్ద సమస్యలు తీరుస్తాయి. అలాంటిదే చాక్‌పీస్కూడా.. ! కేవలం బోర్డు మీద రాయడానికో, ముగ్గులు వేయడానికో కాకుండా దీన్ని చాలా రకాలుగా వాడొచ్చు. అదెలాగో తెలుసుకుదాం.



- దుస్తుల మీద, లెదర్ వస్తువుల మీద నూనె మరకలు పడ్డప్పుడు చాక్‌పీస్‌తో రుద్ది, ఒక పది నిమిషాల తర్వాత దులిపేయాలి. చాక్‌పీస్ నూనెను పూర్తిగా పీల్చుకుని మరకని మాయం చేస్తుంది.
- వెండి, రాగి, ఇత్తడి వస్తువులు నల్లబడుతున్నాయా? అయితే వాటిని తిరిగి మెరిపించాలంటే చాక్‌పీస్ పొడితో శుభ్రపరిస్తు సరి.
- చాక్‌పీస్ పొడిని గుడ్డలో కట్టి తడిగా ఉన్న లేదా చెమట వాసన ఉన్న షూలలో రెండు గంటపాటు (రాత్రంతా ఉంచితే మరీ మంచిది) ఉంచాలి. ఇలా చేస్తే తడి, వాసన పోయి షూలు శుభ్రంగా ఉంటాయి.
- పెన్నుతో రాసేటప్పుడు తప్పు దొర్లిందా.. అందుబాటులో వైట్‌నర్ లేకపోతే కంగారు పడకండి. చాక్‌పీస్ వైట్‌నర్‌గా ఉపయోగించి చూడండి. సమస్య ఇట్టే పరిష్కారమౌతుంది.
- అతి ముఖ్యమైన పేపరు మీద నీళ్ల ఒలికిపోయాయా..? ఫర్వాలేదు. ఆ తడి మీద చాక్‌పీసును దొర్లించండి. నీరంతా మాయమౌతుంది.



- తాళపు చెవి తరచూ తాళంలో ఇరుక్కుపోతుంటే ఆ తాళానికీ తాళపు చెవికీ చాక్‌పీస్ను రుద్దండి సమస్య పరిష్కారమౌతుంది.
- చీమలు పోవాలంటే ఇలా చేయండి. చాక్‌పీసుని కాస్త గ్యాసోలిన్ నూనెలో తడపాలి. లేదంటే దానిపై నాలుగు లెమన్ గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలు వేయాలి. ఆ చాక్‌పీస్ను గోడ వెంబడి గీస్తే ఇక చీమలు ఆ ప్రదేశానికి రావు.




- తెల్లని గోడలపై పగుళ్లను మేకులు కొట్టిన మరకలను, ఆక్‌పీస్తో రుద్ది కవర్ చేయొచ్చు.
- పాత దస్తులు, దుప్పట్లు పెట్టే ప్రదేశంలో చాక్‌పీస్లని ఒక పల్చని గుడ్డలో కట్టి ఉంచితే ముతక వాసన రాదు. ❑

## చెలి చిట్కా

కూరగాయలు వడిలినట్లయితే.. వాటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు ఉంచండి. తాజాగా మారతాయి.



# దుస్తులకు సహజ పరిమళాలు !



తాజాగా కనిపించాలి, చెమట దుర్వాసన రాకూడదు అని సువాసనలిచ్చే ఫ్యాబ్రిక్ కండిషనర్లను వాడతాం. లేదంటే పర్ఫ్యూమ్‌లను స్ప్రే చేసుకుంటాం. వీటితో ఎన్నో అనారోగ్య సమస్యలు. బదులుగా సహజ నూనెలను ప్రయత్నించి చూడండి.

- పెర్‌ఫ్యూమ్‌లు, ఫ్యాబ్రిక్ కండిషనర్ల లోని రసాయ నాలు కొన్నిసార్లు చర్మ సమస్యలకు దారితీస్తే.. మరికొన్ని శ్వాస సంబంధ సమస్యలు తెచ్చిపెడతాయి. సహజ నూనెలు తాజా అనుభూతిని కలిగించడమే కాదు.. ఒత్తిడినీ దూరం చేస్తాయి.
- లావెండర్, నిమ్మ, యుకలిప్టస్, పెప్పర్‌మింట్.. ఇలా మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ని తీసుకోండి. సహజమైనవే కదా.. అని నేరుగా దుస్తులపై చిలకరించేయొద్దు. ఎంచుకున్న ఫ్లేవర్ ఏదైనా ముందు చర్మానికి ఎక్కడైనా రాసుకొని చూడండి. గంటలు గడిచినా ఎలాంటి దురద, మంట ఉండకపోతేనే మీకు నప్పుతుందని అర్థం.
- . ఆ తర్వాత దుస్తులపై ఏదో మూలన కొద్దిగా పూసి కాసేపు వదిలేయాలి. వాటిపైనా మచ్చల్లాంటివి కనిపించకపోతే ఎంపిక సరైయినదన్నట్లే ఇక అప్పుడు అరకప్పు వైట్ వెనిగర్‌కి 10 చుక్కల సహజ నూనెలు కలిపి, జాడించే నీటిలో కలిపితే సరి. దుస్తులు సహజ సువాసనతో నిండిపోతాయి. ❑

# జుట్టుకు రాత్రిపూట నూనెవద్దు..



మనలో చాలామంది రాత్రి నిద్రపోయే ముందు జుట్టుకు నూనె రాస్తారు. కొందరు ఎప్పుడూ నూనెపెట్టుకునే ఉంటారు. ఇలా చేస్తే మేలుకన్నా జుట్టు రాలిపోయే ప్రమాదమే ఎక్కువ.

- జుట్టుకు రాత్రిపూట నూనె రాసుకుని మరుసటి రోజు ఉదయం షాంపూతో స్నానం చేస్తుంటాం. ఎంత ఎక్కువ సేపు నూనెతో ఉంటే అన్ని పోషకాలు అనుకుంటాం. ఇలా చేస్తే జుట్టుకు పోషణ అందదు సరికాదా. మురికి పేరుకుపోతుంది. జుట్టుకు నూనె పెట్టిన రెండు గంటల తర్వాత తలస్నానం చేస్తే చాలు.
- చుండ్రు ఎక్కువగా ఉన్నప్పుడు తలపై నూనె పెట్టొద్దు. ఇలా చేస్తే సమస్య రెట్టింపవుతుంది. బదులుగా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించండి.
- చాలామంది జుట్టు రాలుతుంది అంటే ఎక్కువ మొత్తంలో నూనెను రాస్తుంటారు. ఇదే చికిత్స అనుకుంటారు. కానీ జుట్టు రాలడానికి కారణం హార్మోన్ల హెచ్చుతగ్గులు. సరైన పోషకాలు అందకపోవడం, కేవలం జుట్టు పొడిగా మారినప్పుడు మాత్రమే నూనె రాస్తే సరిపోతుంది. అంది కూడా తగినంత.
- ఏదైనా మితిమీరి చేయకూడదు. చాలమంది హాయిగా ఉంది కదా అని నూనె రాసుకున్నప్పుడల్లా గంటల కొద్ది మసాజ్‌లు చేయించుకుంటుంటారు. ఇలా చేయడం సరైనది కాదు. దీని వల్ల కుదుళ్ల బలహీనమవుతాయి. ఎక్కువసేపు కురులను తాకడం వల్ల అవి రాలిపోయే అవకాశమూ ఉంటుంది. అందుకే ఆయిల్ మసాజ్‌ను నెలకోసారి చేయించుకుంటే చాలు. ❑

# పిల్లల్ని సముదాయించేద్దామిలా !




పొత్తిళ్లలోని పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఎదిగే సమయంలోనే మనల్ని క్షణం ఊపిరి తీసుకోనివ్వరు. ఏదైనా ఇవ్వకపోయినా.. వద్దని వారించినా ఏడుపూ ఆలకలు. మనకేమో విసుగొచ్చేస్తుంది. అలాగని కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చెడు ప్రభావం పడగలదు కాబట్టి. పిల్లలు ఎదిగే సమయంలో పడిపోవటం, ఏడవటం, చేతికందినవి దొర్లించటం.. వాళ్ల చేసే అల్లరి మామూలుగా ఉండదు. అంత మాత్రాన మనం కోపం, చిరాకు ప్రదర్శించకూడదు. ఎందుకంటే ఇదంతా వాళ్ల కొత్త విషయాల్ని నేర్చుకునే క్రమమే. ఆ సమయంలో మన స్పందనను బట్టే పిల్లల ప్రర్తన కూడా మారుతుంది. గట్టిగా అరిచి చెప్పినా, కొట్టినా మొండిగా తయారవుతారు. అందుకే వీలైనంత నెమ్మదిగా ప్రశాంతంగా ఉండాలి. మాట్లాడాలి. అప్పుడే వాళ్లూ మన మాట వింటారు. మానసికంగానూ ఆరోగ్యంగా ఉంటారు.

**భావోద్వేగాలను గమనించండి...** అప్పుడప్పుడే అన్నీ నేర్చుకునే దశలో ఉన్న పిల్లలు.. వాళ్ల భావాలను సరిగా వ్యక్తీకరించలేరు. అడిగినది ఇవ్వలేదనో, నచ్చినట్లు చేయనివ్వల్లేదనో ఏడవటం, మాట వినకపోవడం మామూలే. అలాగని వారి భవోద్వేగాలను కొట్టిపారేయకూడదు. వారి చిట్టి మనసుల్లో ప్రతికూల భావాలు ఏర్పడి, మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. ఎంత అసహనమైనా రానీ.. మనం మాత్రం సానుకూలంగానే మాట్లాడాలి. అప్పుడు వాళ్లూ చెప్పింది అర్థం చేసుకుంటారు. క్రమంగా వారిలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెరుగుతుంది.

**దృష్టి మరల్చండి...** ప్రతిదీ వద్దు అని చెబితే పిల్లలు చిన్నబుచ్చుకుంటారు. ఒకటి వద్దూ అన్నప్పుడు వాళ్ల దృష్టిని మరల్చడానికి ఇంకేదైనా ఇవ్వాలి. అప్పుడు నెమ్మదిస్తారు. అలాగే నిర్ణయాధికారం కూడా చిన్నప్పటి నుంచీ పెంపొందించ చాలి. రెండు వాళ్ల ముందుంచి ఏదో ఒకటి ఎంచుకోనిస్తే వాళ్లకీ సంతృప్తి. ఈ తీరుతో వాళ్లని వాళ్ల నియంత్రించుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఒక్కోసారి మనం అశ్రద్ధ చేసినప్పుడు వాళ్ల అసంతృప్తిని ప్రదర్శించడానికి కూడా ఇలా మొండిగా ప్రవర్తిస్తుంటారు. కోపం పెంచుకోక మనల్ని మనం పరిశీలించుకుంటే ఆ తీరునీ మార్చొచ్చు. పిల్లలు చెప్పేది వినడం, ఏదైనా ప్రయత్నించే మెచ్చుకోవడం, బహుమతుల్వివడం వంటివి చేస్తే వారి ప్రవర్తనలో మొండితనానికి తావుండదు. ❑

17 చుక్కలు 9 వరకు మధ్య చుక్కలు





శాంతి
పి.అండ్ టి కాలని
సరూర్‌నగర్

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com






## వన్డేల్లో కివీస్‌పై పాకిస్థాన్ మహిళా జట్టు తొలి విజయం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 పరులు కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో పాకిస్థాన్ వన్డేల్లో న్యూజిలాండ్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.



సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసి 11 పరుగులు బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కేర్ సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒకసిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి డేవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది. మొదట ఆడిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. అమేలియా కేర్ 77 పరుగులు, మడ్డీ గ్రీన్ 65 పరుగులతో అర్థ శతకాలతో రాణించారు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు బిస్మాహ్ మరూఫ్ 68 పరుగులు, అలియా రియాజ్ 44 పరుగులు దంచికొట్టారు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. స్కోర్లు సమ కావడంతో విజేతను నిర్ణయించేందుకు అంపైర్లు సూపర్ ఓబర్ నిర్వహించారు.




### ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో
## మళ్లీ నంబర్ 1 స్థానానికి భారత్ జట్టు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత్ జట్టు మళ్లీ నవంబర్ 1 స్థానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్ట్‌లో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానానికి చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా చేతిలో భారీ ఓటమితో పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో పాయింట్ల పట్టికలో కొనసాగుతున్నాయి. వరుసగా రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా ఆఖరి మెట్టుప తడబడింది. దాంతో ఈ సారి ఎలాగైనా టెస్ట్ మ్యాచ్‌ను దక్కించుకోవాలనే కసితే భారత్ ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్ టెస్ట్ చాపింయన్ షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా 2024 సంవత్సరంలో భారత్ 16 టెస్ట్‌లు ఆడనుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మ నేతృత్వంలోని భారత్ రెండు టెస్టుల సీరిస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. ఈ నెల 26 నుండి ఇరు జట్ల మధ్య టెస్ట్ సమరం షురూ కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మొదట టెస్టు 2024 జనవరి 25న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఐపీఎల్ మాక్ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు (ఐపీఎల్) సంబంధించి జరిగే వేలానికి ముందు నిర్వహించిన మాక్ వేలంలో పలువురు ఆటగాళ్లకు భారీగా ధర పలికింది. వేలానికి ఈ నెల 19వ తేదీన జరిగే వేలానికి ముందు సోమంవారం జియో సినిమా దీన్ని నిర్వహించింది. ఈ వేలంలో భారీధర కొల్లగొట్టిన వారిలో అగ్రస్థానంలో స్టార్క్ ఉండగా, రెండోస్థానంలో కమిన్స్ ఉన్నా డు.





అలాగే ఎవరూ ఊహించని విధంగా శార్దూల్ ఠాకూర్ కూ అధిక ధర పలికింది. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌తో పాటు, ఆ జట్టు సారధి పాట్ కమిన్స్‌లు ఈ మాక్ వేలంలో భారీ ధరను దక్కించుకున్నారు. మిచెల్ స్టార్క్ గతంలో ప్రాతినిధ్యం వహించిన బెంగుళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ అతడిని ఏకంగా 18.5కోట్ల రూపాయలుపెట్టి దక్కించు కుంది. ఇక వన్డే ప్రపంచ కప్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ రెరాల్డ్ కోయెట్జ్ కూడా 18 కోట్ల రూపాయల మేర ధర పలకగా, ఆసిస్‌కు చెందిన పాట్ కమిన్స్‌ను హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ రూ. 17.50కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. గత 2సీజన్లలో అటు బ్యాటింగ్ తో పాటు, బౌలింగ్‌లో కూడా విఫలమవుతున్న శార్దూల్ ఠాకూర్ అయితే ఏకంగా రూ.14 కోట్ల చొప్పున ధర దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, పార్థీవ్ పటేల్, అనిల్ కుంబ్లేతో పాటు, ఆర్సీబీ మాజీ డైరక్టర్‌ఐక్ హెసెన్, ఇంగ్లండ్ మాజీ సారధి ఇయాన్ మోర్గాన్‌లు ఈ మాక్ వేలంలో పాల్గొన్నారు. హైదరాబాద్ తరపున ఈ వేలంలో పాల్గొన్న మోర్గాన్, కమిన్స్‌కు భారీ ధరకు వెచ్చించగా, గుజరాత్ తరపున పార్థీవ్ పటేల్ కోయెట్జ్ కోసం పోటా పోటీగా వేలం పాడాడు. ఇక తన సుదీర్ఘ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే ఆడిన సురేశ్ రైనా, సీఎస్కే ప్రతినిధిగా వ్యవహరించిన హసరంగ, ట్రావిస్ హెడ్, జోష్ హెజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లను దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అనిల్ కుంబ్లే, శార్దూల్ ఠాకూర్‌కు 14 కోట్ల రూపాయల చొప్పున ధర పలకడం విశేషం. లంక యువ పేసర్ దిల్షాన్ మధుశంకను కోల్‌కతా నైట్ రైడర్స్ 10.50 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. అయితే మాక్ వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లంతా ప్రధానంగా బౌలర్లే కావడం గమనార్హం. దుబాయ్‌లో ఈ నెల 19వ తేదీన జరగనున్న అసలైన వేలంలో కూడా ఈ 10 ఫ్రాంచైజీలు బౌలర్ల మేదే దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గత ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీతో గొడవపడి అతడి అభిమానుల ఆగ్రహానికి గురైన అఫ్గానిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హక్‌కు భారీ షాక్ తగిలింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ 20) ఈ అఫ్గానిస్థాన్ పేసర్‌పై 20 నెలల పాటు నిషేధం విధించింది. ఈ లీగ్‌లో షార్జా వారియర్స్ తరపున ఆడుతున్న నవీన్ రెండుతో పాటు, మూడో సీజన్‌కూ దూరమవనున్నాడు. కోహ్లీ అభిమానులతో మ్యాంగో మ్యాన్ అని పిలిపించుకున్న నవీన్ నిషేధానికి కారణం ఏమిటనేది తెలుసుకుంటే ఐఎల్‌టీ 20లో భాగంగా నవీన్ ఉల్ హక్ షార్జా వారియర్స్ తరపున ఆడుతున్నాడు. అయితే వచ్చే జరుగబోయే రెండో సీజన్ కోసం ఇటీవలే రిటెన్షన్ ప్రక్రియ కూడా మొదలైంది. ముందస్తు ఒప్పందంలో భాగంగా షార్జా టీమ్ నవీన్‌ను రెండో సీజన్‌లో కూడా రిటైన్ చేసుకుంది. ఆ మేరకు అతడికి పేపర్లు పంపినా అగ్రిమెంట్ మీద సంతకం చేయ లేదు. దీనిపై పలు మార్లు అతడిని సంప్రదించినా నవీన్ నుండి ఏ స్పందనా రాకపోవడతో షార్జా జట్టు అఫ్గాన్ పేసర్ నిబంధనలను ఉల్లంఘించాడని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ లీగ్ టీ 20 క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన డిసిప్లినరీ కమిటీ నవీన్‌పై ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో 20 నెలల పాటు నిషేధం విధించింది.

## ఐటి రంగంపై ఆర్థికమాంద్యం ఎఫెక్ట్..

**న్యూఢిల్లీ, డిసెంబరు** 18: ఐటి రంగం ఈ యేడా ది తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్న డూ లేనంతగా ఈ యేడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్ ఫోర్స్, ట్విట్టర్ ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక పింక్‌స్లిప్‌ల బాధ వదిలి పోయిందనుకుంటున్న వేళ ఐటి రంగంలో మరోమారు కుదుపు కనిపిస్తోం ది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగ ళూరులోని ఐటి సంస్థలు షాకింగ్ నిర్ణ యాలు తీసుకుంటున్నాయి.



ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమో షన్లు నిలిపి వేయాలని నిర్ణ యించాయి. బెంగళూరు కేంద్రంగా పనిచేసే దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగు లకు ఇచ్చే వార్షిక పెంపును 10శాతం లోపుకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలందిస్తున్న గ్లోబల్ ఐటి కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ యేడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐటి రంగం పట్టాలెక్కుతుందని భావించారు. అయితే పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కనపెట్టే శాయి. సాధారణంగా ఐటి కంపెనీల్లో వార్షిక పెంపు 20శాతం వరకు ఉంటుంది. ప్రమో షన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ సారి ప్రమోషన్లను నిలిపివేశారు. ఇప్పటికే ప్రమో షన్లు పొందిన వారికి కూడా 10 నుంచి 20శాతంలోపే పెంపు ఇస్తున్నట్లు తెలిసింది. అమెరికా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఉద్యోగి ఒకరు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 2007, 2009 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఐటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల స్థానాన్ని ఆక్రమిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ఒకరు తెలిపారు.

## 10% ఉద్యోగులకు ఉడాన్ ఉద్వాసన




ముంబై, డిసెంబరు 18: ఇ-కామర్స్ యూనికార్న్ ఉడాన్ రూ.2,800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను అంటే 10శాతం తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు కంపెనీలోని ఎఫ్ఎంసిజి బృందం దేశ వ్యాప్తంగా పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబడులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగం గా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్ లో రూ.990 కోట్ల మేర కన్వర్జబుల్ నోట్లను సేకరిం చిన తర్వాత ఉడాన్10శాతం ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పు తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ యేడాది ఇప్పటి వరకు రూ.2800 కోట్ల మేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా, 2025లో ఇనిషి యల్ పబ్లిక్ ఆఫర్‌గా స్టాక్ మార్కెట్లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటి పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.


# వాణిజ్యం

## సంపద సృష్టిలో రిలయన్స్ టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** స్టాక్ మార్కెట్లో రిల యన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హవా కొనసాగుతోంది. గత ఐదేళ్లలో ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ టాప్ ఆల్‌రౌండ్ వెల్త్ క్రియేటర్‌గా నిలిచినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన 2018లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ షేరు గత ఐదేళ్ల లో యేటా 78శాతం చొప్పున ఇన్వెస్టర్లకు లాభా లు పంచింది. స్టాక్ మార్కెట్లో కంపెనీల పని తీరు ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. ఇన్వెస్టర్లకు అత్యధికంగా రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్



వరుసగా ఐదోసారి ఈ జాబితాలో అత్యధిక సంపద సృష్టికర్తగా నిలిచింది. టిసిఎస్ రూ.6,77,400 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,15,500 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.3,61,800 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.2,80,800 కోట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గత ఐదేళ్లలో అత్యంత వేగంగా సంపద సృష్టించిన టాప్ 10 కంపెనీల షేర్లలో రూ.10 లక్షల మదుపు చేస్తే, ఆ పెట్టుబడుల విలువ యేటా 59శాతం వృద్ధితో ఇప్పుడు రూ.కోటికి చేరినట్లు నివేదిక తెలిపింది. కాగా గత ఐదేళ్లలో దేశంలోని టాప్-100 లిస్టెడ్ కంపెనీలు ఇన్వెస్టర్లకు రూ.70.5 లక్షల కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. అంతకు ముందు ఐదేళ్లలో సృష్టించిన రూ.92.2 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువే. ఇదే సమయంలో సంపద సృష్టి వేగం కూడా 28శాతం నుంచి 21 శాతానికి పడిపోయింది. అయితే బిఎస్ఇ సెన్సెక్స్ వృద్ధి రేటు 12శాతంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం ఎక్కువని నివేదిక వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.